నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ బుధవారం 30-12-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:126 పేజీలు:4 వెల: రూ.1/-

సైబరాబాద్ పరిధిలో పెరిగిన నేరాల సంఖ్య

సైబర్ నేరాల సంఖ్య భారీగా ఉంది
వార్షిక నివేదికలో సిపి సజ్జన్నార్ వెల్లడి

సైబరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు గణనీయంగా పెరిగాయని సీపీ సజ్జనార్ వెల్లడించారు. వార్షిక నేర గణాంకాలను సీపీ సజ్జనార్ మంగళవారం విడుదల చేశారు. ఈ ఏడాది సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 6.65 శాతం నేరాలు పెరిగాయని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో 22.7 శాతం తగ్గాయి. మహిళలపై 18.6 శాతం, చిన్నారులపై 12.2 శాతం నేరాలు తగ్గినట్లు సీపీ తెలిపారు. సైబర్ నేరాలు 135 శాతం పెరిగాయని పేర్కొన్నారు. హత్యలు, దోపిడీలు 26 శాతం చొప్పున తగ్గాయన్నారు. హత్యాయత్నం కేసులు 30 శాతం తగ్గగా, అత్యాచారం కేసులు 33 శాతం తగ్గాయని సీపీ స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవహారాల విషయంలో 42 శాతం కేసులు పెరిగాయి. 83 మందిపై పీడీ యాక్టులు నమోదు చేసినట్లు చెప్పారు. ప్రాపర్టీ కేసులకు సంబంధించి ఈ ఏడాది 19 కోట్ల ఆస్తులను సీజ్ చేసినట్లు సీపీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మహిళలు వేధింపులకు సంబంధించి 2302 కేసులు నమోదు కాగా గత ఏడాది తో పోలిస్తే 18.66 శాతం తగ్గాయి. చిన్న పిల్లలు పై వేదింపులు 559 కేసులు నమోదు అయ్యాయి. అలాగే ఈఏడాది 76 మర్డర్ కేసులు నమోదయ్యాయి.

అంటే గత ఏడాది తో పోలిస్తే 25 శాతం తగ్గినట్లు సజ్జనార్ తెలిపారు. ఇకపోతే మందుబాబులకు సైబరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే పదేళ్లు జైలు శిక్ష పడుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారు టెర్రరిస్టులతో సమానమని వ్యాఖ్యానించారు. ఈ వారం రోజులు సైబరాబాద్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నిన్న ఒక్కరోజే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 402 మంది పట్టుపడ్డారన్నారు. కాగా ఇప్పటికే హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై నిషేధం విధించినట్లు సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

ఈ వారం పాటు సైబరాబాద్ పరిధిలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ టీమ్స్ ఉంటాయన్నారు.. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, ఏఆర్ తో పాటు ఎస్‌వోటీ పోలీసులు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ లో పాల్గొంటారని వెల్లడించారు.. తాగి రోడ్లపైకి వచ్చి డ్రైవ్ చేసేవారిని ఎవ్వరినీ వదిలేది లేదని వార్నింగ్ ఇచ్చారు. కరోనా సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిలిపివేసిన పోలీసులు.. తాజాగా మళ్లీ ప్రారంభించిన సంగతి తెలిసిందే.. కరోనా సమయంలో.. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు ఎలాంటి అనుమతులు లేవని ఇప్పటికే స్పష్టం చేసిన సైబరాబాద్ సీపీ.. ఇప్పుడు మందు బాబులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చేశారు.

సైబరాబాద్‌లో వార్షిక నివేదికను మీడియాకు వివరిస్తున్న కమిషనర్ సజ్జన్నార్

కొత్త స్ట్రెయిన్‌తో పిల్లల్లో తీవ్ర ప్రభావం

జాగ్రత్తగా ఉండాలంటున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ తగ్గుముఖం పడుతున్న సమయంలో... కొత్త స్ట్రెయిన్ కరోనా ఇప్పుడు ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. అయితే ఇది పిల్లలపై తీవ్ర ప్రభావం చూపనుందని అంటున్నారు. ఈ వైరస్ యూకేలో పుట్టి క్రమంగా ప్రపంచదేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లోనూ యూకే నుంచి వచ్చినవారిలో పాజిటివ్ కేసులు భారీ సంఖ్యలో నమోదు అవుతుండగా...

అది కొత్త స్ట్రెయినా లేక పాతదేనా? అనేది తేల్చేపనిలో నిపుణులు పడిపోయారు. అయితే, తాజాగా కరోనా కొత్త స్ట్రెయిన్ పై హెచ్చరించింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ఈ కొత్త స్ట్రెయిన్ తో యువతకు, పిల్లలకూ ప్రమాదకరమేనని హెచ్చరిస్తోంది. కొత్త స్ట్రెయిన్ ఏస్2 గ్రాహకాలను ఛేదించి చొచ్చుకెళ్తోంది.. దీంతో పిల్లలకు సులభంగా సోకే ప్రమాదం ఉందని వార్నింగ్ ఇచ్చింది.. యూకేలో నమోదవుతున్న కేసుల్లో 15 ఏళ్లలోపు చిన్నారుల సంఖ్య భారీగా ఉండడమే దీనికి నిదర్శనంగా చెబుతున్నారు.. అయితే, కొత్త స్ట్రెయిన్.. పిల్లలపై ప్రత్యేకంగా దాడి చేస్తుందని మాత్రం స్పష్టంగా చెప్పలేం అంటున్నారు బ్రిటన్ ఆరోగ్య నిపుణురాలు వెండీ బార్క్లే.. కాగా, బ్రిటన్‌లో పురుడుపోసుకున్న కరోనా కొత్త స్ట్రెయిన్ యూరప్‌లోని మరిన్ని దేశాలకు వ్యాపించింది. ఇప్పటికి 8 దేశాలకు పాకగా.. తాజాగా స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లోనూ ఇలాంటి కేసులే నాలుగు నమోదు కావడం కలవరపెడుతోంది..

అమెరికాలో టిఆర్ఎస్ నేత మృతి

కారుకు నిప్పంటుకోవడంతో సజీవదహనం

సంతాపం వ్యక్తం చేసిన ఎన్నారై శాఖ

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, టీఆర్ఎస్ నేత దేవేందర్ నల్లమడ మృతిపై టీఆర్ఎస్ ఎన్నారై శాఖ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలతో పాటు పలువురు ఎన్నారైలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇంటి ముందు పార్క్ చేసిన కారులో నిప్పంటుకోవడంతో మృతి చెందారని, అమెరికాలోని భార్య అనురాధ, కుటుంబ సభ్యులు యుగంధర్‌తో మాట్లాడి సంతాపం తెలియజేసినట్లు పేర్కొన్నారు. కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు. విషయాన్ని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ ఎన్నారై సలహాదారు కవిత దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా మహేశ్ బిగాల మాట్లాడుతూ దేవేందర్ రెడ్డి అమెరికాలోని తెలంగాణ రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి అని, అందరికీ చేదోడు వాదోడుగా ఉండేవాడన్నారు. తనకు ప్రత్యేకంగా ఆయనతో చాలా మంచి అనుబంధం ఉందని, ఏ కార్యక్రమంలోనైనా చురుగ్గా పాల్గొనేవాడని గుర్తు చేశారు. అమెరికాలో ఉన్న టీఆర్ఎస్ యూఎస్ఏ ఎన్నారై సభ్యులతో సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు.

వృక్షవేదం పుస్తకం అద్భుతం

సంతోష్‌ను అభినందించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌కు వృక్ష వేదం పుస్తకాన్ని రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ అందజేశారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అడవులు ప్రకృతి అందాల చిత్రాలతో కూడిన పుస్తకాన్ని వేదాలలో ప్రకృతి, వృక్షాల గురించి చెప్పిన విషయాలను తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో ప్రచురించి తీసుకు వచ్చిన 'వృక్ష వేదం' పుస్తకాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని చూసిన కేటీఆర్ చాలా అద్భుతంగా ఉంది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అడవులను, ప్రకృతి అందాలను చాలా అద్భుతంగా చూపించారని అభినందించారు. పర్యావరణ ప్రేమికులకు ఈ పుస్తకం ఎంతో ఆనందాన్ని ప్రజల్లో పచ్చదనం పట్ల చైతన్యాన్ని తీసుకువస్తుందని మంత్రి చెప్పారు. ఇంత అద్భుతంగా 'వృక్ష వేదం' పుస్తకాన్ని తీసుకు వచ్చిన ఎంపీ సంతోష్ కుమార్‌కు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సంస్థ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ , ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ పాల్గొన్నారు.

మంత్రి కెటిఆర్‌కు వృక్షవేదం పుస్తకాన్ని అందచేసిన ఎంపి సంతోష్ కుమార్

పార్కుల్లో సందర్శకులకు సకల సౌకర్యాలు

హైదరాబాద్, డిసెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కుతో పాటు రాష్ట్రంలోని 8 జూ పార్కుల్లో సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. సందర్శకులను ఆకట్టుకునేలా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం అరణ్య భవన్‌లో నిర్వహించిన 'జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ'(జపాట్) పదో పాలకవర్గ సమావేశంలో వివిధ అంశాలపై మంత్రి సమీక్షించారు.

కొవిడ్ నేపథ్యంలో సందర్శకుల సంఖ్య తగ్గడంతో జూస్ ఉ ఇతర పార్కుల్లో ఆదాయం తగ్గిందని అధికారులు మంత్రికి వివరించారు. కొవిడ్ వల్ల కొన్ని పార్కుల్లో ఎలాంటి ఆదాయం రాకపోడంతో వన్యప్రాణుల ఆహారానికి, నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు పాలక మండలి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర పార్కుల నుంచి నిధులు మళ్లించాలని సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకరించారు.

సందర్శకులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తూనే ..ఆదాయం పెంచుకునే మార్గాలపై సమావేశంలో చర్చించారు. నెహ్రూ జూలాజికల్ పార్కుతో పాటు ఇతర పార్కుల్లో సందర్శకుల ఎంట్రీ ఫీజు పెంచాలనే ప్రతిపాదనపై చర్చించారు. దేశంలోని ఇతర పార్కుల్లో ఎంట్రీ ఫీజు ఎంత వసూలు చేస్తున్నారో పరిశీలించి, సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు.

సందర్శకులకు మరింత ఆహ్లాదాన్ని అందించేందుకు జూ పార్కుల్లో వైల్డ్ లైఫ్, స్నేక్ సొసైటీ లాంటి సంస్థల సహకారంతో వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు తగిన ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ఇతర జూల నుంచి చింపాంజీ, జీరాఫీలను తెప్పించే ప్రతిపాదనపై సమావేశంలో చర్చ జరిగింది. సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్. శోభ, జూ పార్క్ డైరెక్టర్ సిద్ధానంద్ కుక్రేటీ, జూ క్యూరేటర్ ఎన్. క్షితిజ, పాలకవర్గ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరోనా వార్తల కవరేజి చేయడమే మహాపాపం

చైనాలో మహిళా జర్నలిస్టులకు జైలు

బీజింగ్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌కు సంబంధించిన వార్తలు రాస్తున్న ఓ మహిళా జర్నలిస్టుకు చైనా కోర్టు జైలుశిక్ష విధించింది. వూహాన్ నుంచి వార్తలను నివేదించినందుకు చైనా కోర్టు ఝూంగ్ జాన్‌కు నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. వుహాన్ నగరంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ఝూంగ్ జాన్ రిపోర్టింగ్ చేయడంతో ఆమెపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నది. ఝూంగ్‌తో పాటు మరో నలుగురు జర్నలిస్టులు కొన్ని నెలల క్రితం వుహాన్ నుండి అకస్మాత్తుగా అదృశ్యవయ్యారు. ఇద్దరు జర్నలిస్టులు చెన్ క్విషి, లి జెహువా తరువాత విడుదలవగా.. మరో జర్నలిస్ట్ ఇప్పటికీ కనిపించడం లేదు. ప్రజల గొంతును అణచివేయడం తగదని కోర్టు విచారణ సమయంలో అరుస్తూ చెప్పడం కోర్టును మరింత ఆగ్రహానికి గురిచేసింది. విచారణ కేవలం మూడు గంటల పాటే కొనసాగిందని, విచారణకు ఝూంగ్ వీల్‌చైర్‌లో లాబీల్లో కనిపించిందని ఝూంగ్ తరఫు న్యాయవాది వీ చాట్ యాప్‌లో వెల్లడించారు. ఝూంగ్ చాలా బరువు కోల్పోయిందని, ఆమె గతంలో కన్నా బలహీనంగా మారిందని ఆమె తరఫు న్యాయవాది పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి గురించిన విషయాలను తెలుసుకోవడానికి, చనిపోయిన వారి సంఖ్యను తెలుసుకునేందుకు ఝూంగ్ గత ఫిబ్రవరిలో వుహాన్ నగరంలు చేరుకున్నారు. చాలా నెలలపాటు వుహాన్ నగరంలో నిండిపోయిన దవాఖానల వాస్తవ పరిస్థితుల గురించి, ఉపాధి, వ్యాపారాలకు సంబంధించిన వారి కథలను వీడియోల రూపంలో తయారుచేశారు. ఝూంగ్ తన వీడియోలలో ప్రభుతాన్ని తీవ్రంగా విమర్శిస్తూ.. విజిల్ బ్లోయంలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన అరెస్టు, నేరారోపణలకు వ్యతిరేకంగా ఝూంగ్ తొలుత నిరవధిక నిరాహార దీక్ష చేపట్టింది. అయితే, ఆమె నిర్ణయాలను అధికారులు బలవంతంగా కట్టడిచేసి.. గొంతులోకి ద్రవాలను పోసి దీక్షలను భగ్నం చేశారని ఝూంగ్ న్యాయవాది చెప్పారు. అబద్ధాలు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేసిన ఆరోపణలపై ఝూంగ్‌ను బలవంతంగా షాంఘైకి పంపినట్లు ఆమె స్నేహితులు చెప్తున్నారు.

మాటమీద నిలబడని వ్యక్తి కెసిఆర్: డికె అరుణ

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): కేసీఆర్ మాట మీద నిలబడే వ్యక్తి కాదన్నారు బీజేపీ సీనియర్ నేత డీకే అరుణ. నియంత్రిత సాగు తప్పు అని కేసీఆర్ కు సోయి వచ్చినట్టుందన్నారు. బంద్‌లో టీఆర్ఎస్ కార్యకర్తలు తప్ప రైతులెవరూ పాల్గొనలేదన్నారు. పార్టీ కార్యాలయలలో మీడియాతో మాట్లాడుతూ దురుద్దేశంతోనే వ్యవసాయ చట్టాలను టీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. చట్టాలకు రైతులు అనుకూలమనే జ్ఞానం కేసీఆర్ కు కలిగిందన్నారు. కొనుగోలు సెంటర్లు ఎత్తేస్తామని రైతులను కేసీఆర్ భయపెడుతున్నారన్నారు. రైతులను బెదిరించేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఏ ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలు ఎత్తేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర పథకాలను రాష్ట్ర సర్కార్ అడ్డుకుంటుందన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో యూకె స్ట్రెయిన్

11మందికి పాజిటివ్‌గా వచ్చినట్లు నిర్ధారణ

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): ఇప్పుడు కరోనా కంటే ఎక్కువ టెన్షన్ పెడుతున్న కొత్త స్ట్రెయిన్ కేసులు తెలుగు రాష్ట్రాల్లోనూ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. యూకేలో పుట్టి.. ప్రపంచదేశాలకు పాకుతోన్న ఈ వైరస్ ఇప్పుడు.. భారత్‌ను కూడా కలవరపెడుతోంది... ఇప్పటికే తెలంగాణలో రెండు కేసులు వెలుగు చూడగా.. ఏపీలోనూ ఓ కేసు నమోదు అయ్యింది.. యూకే నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన వారిలో 11 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.. ఇక, 11 కరోనా పాజిటివ్ కేసుల్లో ఒకరికి యూకే స్ట్రెయిన్ కలిగిన కరోనాగా నిర్ధారించారు వైద్యులు.. రాజమండ్రికి చెందిన యూకే రిటర్నీకి యూకే కరోనా సోకినట్టుగా గుర్తించారు.. అయితే, మిగతా 10 మందిలో యూకే స్ట్రెయిన్ ఆనవాళ్లు మాత్రం కనిపించడంలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఈ ఒకే కేసు ఏపీలో కలవరం సృష్టిస్తోంది... అప్రమత్తమైన అధికారులు ఇప్పటికే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని జిల్లాల అధికారులకు కీలక సూచనలు చేశారు. కాగా, యూకే రిటర్న్స్ లో ఇప్పటి వరకు ఆరుగురికి కరోనా కొత్త స్ట్రెయిన్ నిర్ధారణ అయినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

యూపీ అసెంబ్లీ పోల్స్.. తొలి అభ్యర్థిని ప్రకటించిన ఏఐఎంఐఎం

లక్నో , డిసెంబర్29: ఎన్నికలు అంటే చాలు.. పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఓ పట్టానా కొలిక్కి రాదు.

అభ్యర్థులను ఫైనల్ చేసే సరికి పార్టీల తల ప్రాణం తోకకు వస్తుంది. ఇటువంటి ప్రయానలకు ఆస్కారం లేకుండా ఇప్పటినుంచి పోటీచేసే అభ్యర్థులను పరిచయం చేస్తూ ఎంఐఎం పార్టీ మాంచి దూకుడును కొనసాగిస్తుంది. ఎక్కడా? ఏంటీ అనుకుంటున్నారా? ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో. యూపీ అసెంబ్లీ ఎన్నికలు 2022 ప్రథమార్థంలో జరగనున్నాయి.

ఈ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీచేసే తన తొలి అభ్యర్థిని ఆల్ ఇండియా మజ్లిస్ - ఇ - ఎత్తేహాద్ ముస్లీమీన్(ఏఐఎంఐఎం) ఇప్పుడే ప్రకటించింది.

భాగస్వామ్య పక్షాలతోని నామమాత్రపు సంప్రదింపులు లేకుండానే ఏకగ్రీవంగా అభ్యర్థి పేరును వెల్లడించింది.

బల్రాంపూర్ జిల్లాలోని ఉట్రౌలా అసెంబ్లీ స్థానానికి డాక్టర్ అబ్దుల్ మన్నన్‌ను తమ పార్టీ అభ్యర్థిగా ఎంఐఎం ప్రకటించింది.

అబ్దుల్ మన్నన్ కంటి వైద్యులు. పీస్ పార్టీని వదిలి మన్నన్ ఈ నెల ప్రారంభంలో ఏఐఎంఐఎంలో చేరారు.

డిసెంబర్ 16న ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసి లక్నోలో సుహెల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్‌పీ) చీఫ్ ఓం ప్రకాష్ రాజ్భర్‌ను 2022 అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు విషయమై కలిశారు. ఒక రోజు తరువాత ప్రగతిశీల్ సమాజ్ వాదీ పార్టీ లోహియా (పీఎస్‌పీఎల్) చీఫ్ శివపాల్ సింగ్ యాదవ్ కూటమిలో చేరే విషయమై రాజ్భర్‌ను కలిసి చర్చించారు.

గుప్తనిధుల తవ్వకాలు: ఒకరి అరెస్ట్

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): వికారాబాద్ జిల్లా దోమ మండలం గుండాల్‌లో గుప్త నిధుల తవ్వకం ఘటన కలకలం రేపింది. సోమవారం అర్ధరాత్రి ఓ రైతు పొలంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి వెళ్లారు. ఈ సందర్భంగా తవ్వకాలకు పాల్పడిన ముఠాలోని వ్యక్తిని పట్టుకున్నారు. సదరు వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు బంగారు వినాయకుడి విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విగ్రహంతో పాటు ఆభరణాలు సైతం ఉన్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్ తరగతులపై మంత్రి సబిత ఆరా

విద్యార్థులను కలిసి చర్చించిన మంత్రి

హైదరాబాద్,డిసెంబర్29 (ఆర్ఎన్ఎ):విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. మహేశ్వరం మండలం, తుక్కుగూడలోని ప్రైమరీ స్కూల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆన్‌లైన్ క్లాసులు టీవీలో చూస్తున్నారా, ఫోన్‌లోనా అని విద్యార్థులను మంత్రి సబిత ఆరా తీశారు. మాస్క్‌లు పెట్టుకోవాలని, కరోనా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చదువు పై దృష్టి పెట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏమైనా సందేహాలు ఉంటే పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో సమాధానాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. కొంత మంది విద్యార్థులు వర్క్‌షీట్ లు తీసుకొని, తప్పులు సరిదిద్దుకొంటున్నారని మంత్రికి టీచర్లు తెలిపారు. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, టీచర్లు విద్యార్థుల ప్రయోజనం కోరుతూ, వారి భవిష్యత్తు దృష్ట్యా సహకరించాలని సబిత కోరారు

పత్తి కొనుగోళ్లపై ఆంక్షలు ఎత్తివేయాలి : మంత్రి నిరంజన్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 29: పత్తి కొనుగోళ్లపై సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆంక్షలు ఎత్తివేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు ఆయన మంగళవారం సీసీఐ సీఎండీకి లేఖ రాశారు. పత్తి కొనుగోలుకు పరిమితి విధిస్తే రైతులు ఇబ్బంది పడే అవకాశముందని, రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకొని పరిమితిని ఎత్తివేయాలని కోరారు.

కొనుగోళ్లపై పరిమితి నిర్దేశించడం సరికాదని, జనవరి నెలాఖరు వరకు ఆంక్షలన్నింటిని ఎత్తివేయాలని సూచించారు. ఔ

పంట చేతికొచ్చే సమయంలో ఆంక్షలు విధించడంతో రైతులు మద్దతు ధర దక్కదనే ఆందోళనకు లోనవుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కేవలం 100 నుంచి 800 బేళ్లకు మించి కొనుగోలు చేసేది లేదని సీసీఐ తాజాగా నిర్ణయం తీసుకుంది. మద్దతు ధరలోనూ రూ. 100 కోత విధించిన విషయం తెలిసిందే.



కెసిఆర్ యూటర్న్ ఎందుకు తీసుకున్నట్లు ?

నేటినిజం
బుధవారం 30-12-2020

తెలంగాణలో సిఎం కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా దానిని ముందుకు తీసుకుని వెళ్లడంలో దాదాపుగా విఫలమవుతున్నారు. నియంత్రిత సాగు విషయంలో అదే జరిగింది. ఒక్క పంటకే చేతులెత్తేసారు. సన్నాలు పండించాలని చెప్పి వాటిని కొనుగోలు చేయడంలో విఫలమయ్యారు. రైతులు ఆందోళన చేసినా పట్టించుకోలేదు. దీనిపై ఆందోళనలు, నిరసనలు పెద్ద ఎత్తున చెలరేగుతున్న తరుణంలో మరో నిర్ణయం తీసుకుని అందరినీ హతాశులను చేశారు. నియంత్రిత సాగు అక్కర్లేదని, ఎవరికి నచ్చిన పంటలను వారు వేసుకోవచ్చని అన్నారు. నిజానికి నియంత్రిత సాగుపై ఊరూవాడా పెద్ద ఎత్తు ప్రచారంతో గత్తర లేపారు. చెప్పిన పంటలు వేయకుంటే రైతుబంధును ఆపేస్తామన్న ప్రచారం కూడా సాగింది. ఇంతలోనే ఎందుకిలా జరిగిందన్నదే అర్థం కాని ప్రశ్న. మనో విషయమేమంటే రైతుల పంటలను ఇకనుంచి గ్రామాల్లో కొనుగోలు చేయమని చేతులెత్తేశారు. ఇలా ఎందుకు చేస్తున్నారనడానికి కారణాలు తెలియదు. ప్రజల్లో, రైతుల్లో ఆందోళనలు వ్యక్తం అవుతున్నా పట్టించుకునే ప్రయత్నం కూడా సాగడం లేదు. అనేక విషయాల్లో ఇదే జరుగుతోంది. అసంబద్ధ నిర్ణయాలు తీసుకోవడం..మధ్యలోనే వదిలేయడం అన్న ఆనవాయితీ ఎంతవరకు మంచిదో ఆలోచించాలి. తెలంగాణ ఉద్యమనేతగా, తొలి సిఎంగా ప్రత్యేకత సంతరించుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ రకరకాలుగా మాట మార్చడం విశ్వసీయతకు విఘాతం కలిగిస్తుంది. పైగా మొదట ఒక వైఖరి తీసుకుని దానిపై అదేపనిగా ప్రచారం చేయడంలో దిట్ట. అలాగే ఆ నిర్ణయాన్ని మార్చుకోవడంలోనూ అంతే సిద్ధహస్తులుగా నిరూపించుకున్నారు. తెలంగాణలో పంట ప్రణాళిక గురించి బాగా కసరత్తు చేసి..ఫలానా పంటలే వేయాలన్నారు. చెప్పిన పంట కాకుండా మరొకటి వేస్తే ఊరుకోబోమని, కొనుగోళ్లు చేయబోమని కఠినంగా ప్రచారం చేశారు. అలావేసే పంటకు బాధ్యత రైతులదే అన్నారు. చెప్పిన పంటలకు ధరలు వచ్చేలా చేస్తామని, అందుకు తమదే బాధ్యతని ప్రచారం చేయించారు. తీరా ప్రభుత్వం మాట విని ఆ పంట వేశాక ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్నది సన్నాల విషయంలో చూశాం. నియంత్రిత సాగు విషయంలో ఎన్నో సమీక్షకులు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఊరూవాడా తిరిగి వాటిని ప్రచారం చేశారు. ఇంత హడావుడి చేసిన సిఎం కెసిఆర్ ఇప్పుడు చెప్పాపెట్టకుండా వెనక్కు తగ్గారు. దానికి కారణాలు మాత్రం చెప్పలేదు. ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందో చెప్పలేదు. కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కూడా చెప్పలేదు. ఎవరు ఏ పంటైనా వేసుకోవచ్చని అనడానికి ఎందుకింత హడావిడి చేశారో ఆ కెసిఆర్‌కే తెలియాలి. ప్రతిగింజా కొంటామని ప్రకటించిన కొద్ది రోజులలోనే....కొనుగోలు బాధ్యత ప్రభుత్వానికి కాదన్నారు. రైతు ఎక్కడైనా అమ్ముకోవచ్చునంటూ కొనుగోలు కేంద్రాలు ఎత్తి వేస్తామని ప్రకటించారు. వాస్తవానికి ఇందులో మాట తప్పడమే గాక రైతులను వంచించడం, బాధ్యతల నుంచి తప్పించుకోవడం ప్రస్ఫుటంగా కనావస్తోంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలపై హుంకరించిన కెసిఆర్ అంతలోనే చప్పబడి పోయారు. చట్టాలను ఉపసంహరించుకోవాని ఉధృతంగా ఆందోళన సాగుతున్నా వారి గురించి పెద్దగా పట్టించుకోలేదు. కేంద్రచట్టాలను మొదట గట్టిగా వ్యతిరేకించి, బంద్‌ను బలపర్చి, రోడ్ల పైన ఆందోళనలు చేసిందీ ఆయనే. తన ప్రకటనను గాని, కేంద్ర శాసనాలపై వ్యతిరేకతను గాని మార్చుకుంటున్నట్లు సూటిగా అంగీకరించకుండా పెద్ద యుటర్న్ తీసుకోవడం వెనక కారణమేమై ఉంటుందా అన్నది ప్రజలకు వదిలేశారు. జిహెచ్ఎంసి ఎన్నికలకు ముందు కెసిఆర్ కేంద్రం విధానాలపై నిప్పులు కక్కారు. జాతీయ స్థాయిలో బిజెపి మతతత్వ కేంద్రీకృత విధానాను వ్యతిరేకించే పార్టీ నేతలతో డిసెంబరు రెండవ వారంలో హైదరాబాదులో పెద్ద సదస్సును జరిపి ప్రాంతాయ పార్టీల నేతలను కలుపుకుని పోతానన్నారు. గ్రేటర్ ఎన్నిక ప్రచారంలోనూ మంత్రి కెటిఆర్ తీవ్రమైన భాషలో బిజెపిని విమర్శించారు. దాన్ని సంకేతంగా తీసుకుని ఇతర నేతలు చెలరేగిపోయారు. బిజెపి ఎక్కువ ఫలితాలు సాధించినప్పటికీ మేయర్ అయ్యే అవకాశమే లేదు. కాని టిఆర్ఎస్ అధినేత మాత్రం ఆ దెబ్బతో మారి పోయినట్టు సంకేతాలు వదిలారు. హఠాత్తుగా ఢల్లీ వెళ్లి ప్రధాని మోడీని ఇతర కేంద్ర నేతలను కలసి వచ్చాక క్రమంగా ఆయనలో మార్పులు కనిపిస్తున్నాయి. ఆ మార్పులు ప్రజలకు సంబంధించినవి మాత్రం కాదు. తాను ప్రకటించిన నిర్ణయాలను వెనక్కి తీసుకునే మార్పులుగా గుర్తించాలి. కేంద్రానికి లొంగి పోయారన్న విమర్శలు చెలరేగినా పెద్దగా స్పందించడం లేదు. అన్నింటికీ ముందుండే ఆయన తనయుడు, మంత్రి కెటిఆర్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. సూచాయగా కూడా తన అభిప్రాయాలను చెప్పడం లేదు. కేంద్రంలోని బిజెపి పెద్దతలతో రాజీ కుదుర్చుకుని వచ్చారంటూ వెలువడిన కథనాలు ఎలా వున్నా వచ్చిన తర్వాత మాత్రం కెసిఆర్ మాట తీరు మారింది. అంతకు ముందు విన్న విమర్శలు వినిపించడం లేదు. డిసెంబర్ గడిచిపోతున్నా జాతీయ సమావేశం గురించి మళ్లీ మాట్లాడడం లేదు. కెసిఆర్ ఎంత కోరుకున్నా ఆయనతో రాజీకి తాము సిద్ధంగా లేమని బిజెపి రాష్ట్రనాయకులు మాత్రం తేలిగ్గా మాట్లాడు తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ విధానాలపై ముఖ్యమంత్రి గతానికి విరుద్ధంగా మాట్లాడటం కొనుగోలు కేంద్రాలు ఎత్తివేయడం రైతాంగాన్ని దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. మొత్తంగా వ్యవసాయ విషయంలో ఎందుకు వెనక్కి తగ్గారన్నది చెబుతారా లేదా అన్నది చూడాలి. ఈ క్రమంలో కెసిఆర్ వెనక్కి తగ్గగా అక్కడక్కడా టిఆర్ఎస్ నేతలు మాత్రం ఇంకా బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి అధ్యక్షుడు మాత్రం ఘాటుగానే స్పందిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఊరూవాడా తిరుగుతూ కెసిఆర్‌కు జైలు తప్పదని హెచ్చరిస్తున్నారు.

బ్యాంకుల్లో డిజిటలీకరణకు పెరుగుతున్న ఆదరణ

చెక్ పేమెంట్‌లోనూ మార్పులకు ఆర్‌బిఐ ఆదేశాలు

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): బ్యాంకుల్లో లావాదేవీలకు డిజిటల్‌కు ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే నెఫ్ట్, ఆర్టీజీఎస్ లావాదేవీలపై ఛార్జీలను కూడా ఆర్బీఐ ఎత్తివేసింది. డిజిటల్ పేమెంట్ యాప్ లతో పాటు, కార్డ్ లెస్ పేమెంట్ లు కూడా భారీగానే జరుగుతున్నాయి. ఇప్పటివరకు పిన్ ఎంటర్ చేయకుండా రూ.2వేల వరకు మాత్రమే లావాదేవీలకు అవకాశం ఉంది. అయితే, జనవరి1 నుంచి ఎలాంటి పిన్ లేకుండానే రూ.5వేల వరకు ట్రాన్సాక్షన్ లకు అవకాశం రానుంది. ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం కస్టమర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండనుంది. అలాగే చెక్కుల ద్వారా జరిగే ట్రాన్సాక్షన్లకు కొత్త రూల్స్ వచ్చేశాయి. జనవరి1 నుంచి చెక్ పేమెంట్ల కోసం పాజిటివ్ పే సిస్టమ్ అమలు కానుంది. ఈ సిస్టమ్ ప్రకారం చెక్ ఇచ్చిన కస్టమర్ వివరాలను బ్యాంక్ మరోసారి కన్ ఫమ్ చేసుకుంటుంది. అంటే చెక్కు ఇచ్చినప్పుడు.. చెక్ నంబర్, చెక్ తేదీతో పాటు, ఎవరిపేరున ఇస్తున్నామో వాళ్ల పేరు, ఎకౌంట్ నంబర్, అమౌంట్ మొదలైన వివరాలతో పాటు, చెక్కు రెండు వైపులా ఫొటోలను తీసి.. బ్యాంకుకు ముందే అందించాలి. ఈ వివరాలతో చెక్కులను పోల్చి చూసి... రెండింట్లో వివరాలు ఒకేలా ఉంటేనే బ్యాంకులు ఓకే అంటాయి. రూ.50 వేలు దాటిన చెక్ చెల్లింపులకు ఇది తప్పనిసరి కానుంది. బ్యాంకు లావాదేవీల్లో మోసాలు ఏటా పెరుగుతున్నాయి. వాటికి అడ్డుకట్ట వేసేందుకే ఈ పాజిటివ్ పేను ప్రవేశపెట్టారు.

వాట్సాప్‌కు మన ఫోన్ సరిపోతుందా?

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లతో అప్ డేట్స్ తో వస్తున్న వాట్సాప్... ఏటా కొన్నిడివైజ్ లకు సపోర్ట్ నిలిపివేస్తోంది. ఫలితంగా ఆ ఫోన్ లలో వాట్సాప్ ఉపయోగించే అవకాశం ఉండదు. లాస్టియర్ ఐఓస్ 8.0 కన్నా తక్కువ తక్కువ వెర్షన్ కలిగిన యాపిల్ ఐఫోన్లకు, ఆండ్రాయిడ్ 2.3.7 వెర్షన్ కలిగిన ఆండ్రాయిడ్ ఫోన్లకు వాట్సాప్ పనిచేయటం ఆగిపోయింది. వచ్చే జనవరి 1 నుంచి మరికొన్ని ఫోన్లకు వాట్సాప్ సపోర్ట్ ఆగిపోనుంది. అంటే ఆ ఫోన్లలో వాట్సాప్ పనిచేయదని అంటున్నారు.

జిఎస్టీ ఫైల్స్ ఏడాదికి నాలుగే

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): జనవరి నుంచి జీఎస్టీ చెల్లింపు విధానంలో కూడా మార్పులు రానున్నాయి. ఇప్పటివరకు నెలకు ఒకటి చొప్పున ఏడాదికి 12 రిటర్న్స్ ఇవ్వాల్సి వస్తోంది. కానీ, ఈ జనవరి 1 నుంచి మూడు నెలలకోసారి అంటే ఏడాదికి నాలుగు రిటర్న్స్ ఫైల్ చేస్తే సరిపోతుంది. ఈ విధానం జనవరి 1 నుంచి అమల్లోకి వస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 94 లక్షల మంది చిన్న వ్యాపారస్థులకు ఇది ఉపయోగపడుతుంది. ఏడాదికి రూ.5 కోట్ల లోపు అమ్మకాలు ఉండే వ్యాపారాలు దీని కిందికి వస్తాయి.

ల్యాండ్ లైన్ డయల్‌కు జీరో చేర్చాలిందే

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): ఇప్పటివరకు ల్యాండ్ లైన్ నుండి మొబైల్ కు కాల్ చేయాలంటే ... జస్ట్ మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే చాలు. కానీ, జనవరి 1 నుంచి ల్యాండ్ లైన్ నుంచి మొబైల్ ఫోన్ చేయాలంటే నంబర్‌కు ముందు జీరో కచ్చితంగా డయల్ చేయాలి. లేకపోతే నంబర్ కలవదు. అయితే, మొబైల్ నుంచి మొబైల్ కు చేయాలన్నా, ఫిక్స్ డ్ లైన్ నుంచి ఫిక్స్ డ్ లైన్ కు చేయాలన్నా నంబర్లలో ఎలాంటి మార్పు ఉండదు. ఈ కొత్త మార్పు వల్ల 2539 మిలియన్‌ల నంబర్ సిరీస్ లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

బండి సంజయ్‌కు ఆయన భాషలోనే సమాధానం చెబుతాం

ఎంపిగా ఆయన కరీంనగర్‌కు ఒరగబెట్టిందేమిటి?
మీడియా సమావేశంలో మండిపడ్డ టిఆర్ఎస్ నేతలు

కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నేతలు మంత్రి గంగుల కమలాకర్, విప్ బాల్క సుమన్ తదితరులు

కరీంనగర్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): సీఎం కెసిఆర్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు టిఆర్ఎస్ నేతలు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఇలా మాట్లాడితే వారి భాషలోనే సమాధానం చెబుతామన్నారు. ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఏం చేశావో చెప్పాలని బండి సంజయ్‌ని వారు డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో మంగళవారం ప్రభుత్వ విప్ బాల్క సుమన్.. బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, టీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సంజయ్‌కి ఎంపీ పదవి కూడా సీఎం కేసీఆర్ పెట్టిన భిక్షేనన్నారు. ఆయన ఉద్యమం చేయకుంటే.. తెలంగాణ రాకుంటే సంజయ్‌కి ఆ పదవి ఎక్కడిదని ప్రశ్నించారు. ఎంపీగా వినోద్‌కుమార్ కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వేలైన్, ట్రిపుల్ ఐటీ, జాతీయ రహదారుల కోసం ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఐటీ రాయచూర్‌కు తరలి పోయిందని, దానికి సంజయ్ అసమర్థత కారణం కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు బండి సంజయ్ ఎక్కడున్నాడని బాల్క సుమన్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడంతోనే బీజేపీకి తెలంగాణ శాఖ ఏర్పడిందన్నారు. బండి సంజయ్‌కు అధ్యక్ష పదవి కేసీఆర్ భిక్ష అని ఆయన పేర్కొన్నారు. ఎంపీగా గెలిచిన సంజయ్ కరీంనగర్‌కు ఏం చేశాడని బాల్క సుమన్ ప్రశ్నించారు. కరీంనగర్‌కు జాతీయ రహదారులేవని నిలదీశారు. ఎస్ఈ ఆఫీసును తరలించింది ఎవరని ప్రశ్నించారు. ఎంపీగా గెలిచి కరీంనగర్‌కు ఒరిగబెట్టింది ఏంటన్నారు. కేసీఆర్‌ను తిట్టడం తప్ప ఏం చేశావని ప్రశ్నించారు. కాళేశ్వరానికి జాతీయ హోదా తెప్పించాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీ అధ్యక్షురాలు కనుమల్ల విజయ, మేయర్ సునీల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విపక్షాలకు మరో అస్త్రం అందించిన సిఎం కెసిఆర్

ఇక పంటల కొనుగోలు కేంద్రాల ఎత్తివేతపై పోరాటం
నియంత్రిత సాగుపైనా పోరుకు విపక్షాల రంగం సిద్ధం

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): పంటలకొనుగోళ్లు, నియంత్రిత సాగుపై సిఎం కెసిఆర్ వెనక్కి తగ్గడం విపక్షాలకు కలసివచ్చే అంశంగా మారింది. ప్రధానంగా మళ్లీ సత్తా చాటాలనుకుంటున్న కాంగ్రెస్ దీనిపై పోరాటాలకు సిద్ధం అవుతోంది. అలాగే పిసిసి చీఫ్ పదవి ఆశిస్తున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏకంగా దీక్ష చేపడతామని హెచ్చరించారు. అలాగే మరో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కూడా తనకుతానుగా ఆందోళనకు సిద్ధమని ప్రకటించారు. మొత్తంగా కెసిఆర్ తీసుకుని వెరక్కి తగ్గిన నిర్ణయాలు విపక్షాలకు అస్త్రాలుగా మారుతున్నాయి. మరో వైపు కెసిఆర్ కు ఆలస్యంగానైనా కళ్లు తెరుచుకోవడం మంచిదేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అంటున్నారు. ఎపి ముఖ్యమంత్రి జగన్, టిడిపి అధినేత చంద్రబాబు కేంద్రానికి లోబడి వ్యవహరిస్తుండగా కొంత వ్యతిరేకంగా మాటాడిన కెసిఆర్ కూడా దెబ్బకు మారిపోవడం రాజకయీంగా అనూమ్య పరిణామంగానే చూడాలి. ఇంత హడావుడిగా ఎందుకు యుటర్న్ తీసుకోవడం ఆయనకే గాక పార్టీలోని నాయకత్వానికి కూడా సమస్యగా సవాలుగా మారబోతుంది. రైతు వ్యతిరేక శాసనాలపై అకాలీదళ్‌తో సహా మిత్ర పక్షాలు దూరమవుతుంటే విమర్శలు చేసిన కెసిఆర్ వంటి వారు వెనక్కి తగ్గడం విపక్ష పార్టీలకు కలసి వచ్చే అంశంగానే చూడాలి. ఇది బిజెపికి కూడా కలసివచ్చే అంశంగానే పరిగణించాలి. ఈ క్రమంలో పంట కొనుగోలు కేంద్రాలను ఎత్తేయాలని ఏ చట్టం చెప్పిందని సీఎం కేసీఆర్‌ను బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ తాజాగా నిలదీశారు. వీటిని ఎత్తేయడం వెనుక ఏదో కుట్ర దాగుందని అనుమానం వ్యక్తం చేశారు. కొనుగోలు సెంటర్లను కొనసాగించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రైతు వేదికలను నిర్మించారని, వాటిని పంట కొనుగోలు కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. మొన్నటి దుబ్బాక ఫలితం, తరవాత గ్రేటర్ ఫలితాలతో అధికార టిఆర్ఎస్ కొంత అయోమయంలో పడ్డట్లుగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల మద్దతు లేకపోవడాన్ని గమనించి కేసీఆర్ సరికొత్త కుట్రకు తెరలేపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్న విమర్శలను కాంగ్రెస్ చేస్తోంది. యూ టర్న్ ల సీఎంగా పేరున్న కేసీఆర్ ఇప్పుడు అగ్రి చట్టాలపై కూడా యూ టర్న్ తీసుకోవడం వెనుక ఏముందనేది ఆయనే స్పష్టం చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర వ్యవసాయ చట్టాలను కేసీఆర్ నిజంగానే నిస్వార్థంగా సమర్థించినట్లయితే గ్రామాల వారీగా ఆఫీసర్లతో కలిసి అవగాహన సదస్సులు పెట్టాలని, అప్పుడే జనం నమ్ముతారని మరోవైపు బండి సంజయ్ అంటున్నారు. లేదంటే కేసీఆర్ సంగతేంటో తేలుస్తామని సంజయ్ హెచ్చరించారు. ఇకపోతే ధాన్యం కొనరుగోలు కేంద్రాల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 7, 500 కోట్ల నష్టం వచ్చిందని చెప్పిన కేసీఆర్.. ఎలా నష్టం వస్తుందో, ఎందుకు వస్తుందో చెప్పాలని కాంగ్రెస్ నేతలు నిలదీశారు. వరి, పత్తిని కేంద్రమే కొనుగోలు చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలా నష్టం వచ్చిందని ప్రశ్నించారు. రైతుల కోసం చేసే ఖర్చును నష్టంగా చూస్తారా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు మండిపడుతున్నారు. ట్రాన్స్ పోర్టు ఖర్చులు, సంచులు అన్నీ కేంద్రమే ఇస్తోంది. సీసీఎస్, ఎఫ్ సీఐ సెంటర్లను కేంద్రమే నిర్వహిస్తోంది. ఎంఎస్పీ కేంద్రమే చెల్లిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎట్ల నష్టం వస్తుందని బిజెపి నేతలు ప్రశ్నిస్తున్నారు. మొత్తంగా ఈ విషయంలో విపక్షాల నుంచి ముమ్ముందు పెద్ద ఎత్తున విమర్శలు, ఆందోళనలు ఎదుర్కోక తప్పని పరిస్తితి ఏర్పడిందనే చెప్పాలి.

కేంద్ర ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదు

పెద్దపల్లి జిల్లా ధర్మారంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి/ధర్మారం,డిసెంబర్29 : కేంద్ర ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. జిల్లాలోని ధర్మారం మండలంలో మంత్రి ఈశ్వర్ పర్యటించారు. లంబాడి తండ బి గ్రామంలో రూ.64 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అనంతరం ధర్మారం మండల కేంద్రంలో పర్యటించి రూ.22 లక్షల నిధులతో నిర్మించిన రైతు వేదికను ప్రారంభించారు. అనంతరం రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన వైకుంఠధామాన్ని ఆయన ప్రారంభించారు.

రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న టౌన్ హాల్, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత ఆరు సంవత్సరాల పాలనలో రైతులకు మేలు చేసే ఒక్క పథకం తీసుకురాలేదని విమర్శించారు. కానీ ఆ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఇష్టానుసారంగా ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. దీనిని రైతులు తిప్పికొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు.

ప్రజలకు మేలు చేయని ఆ పార్టీ నాయకులు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని ఆయన ధ్వజమెత్తారు. విపక్షాల మోసపూరిత మాటలను రైతులు, ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో నమ్మవద్దని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే రైతులకు అండదండగా ఉందని సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అన్నారు.

చర్చలపై ఓరోజు వెనక్కు

రైతులను చర్చలకు పిలిచిన కేంద్రం
డిసెంబర్ 30న చర్చలకు రావాల్సిందిగా ఆహ్వానం

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్): వ్యవసాయ సంస్కరణల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న రైతులను కేంద్ర ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. డిసెంబర్ 30న చర్చలకు రావాల్సిందిగా ఆహ్వానం పలికింది. డిసెంబర్ 30న మధ్యాహ్నం 2 గంటలకు విజ్ఞాన్ భవన్‌లో చర్చలకు రావాల్సిందిగా కోరింది. నెల రోజులకు పైగా ఆందోళన చేస్తున్న రైతులు తాము చర్చలకు సిద్ధమని ప్రకటించారు. డిసెంబర్ 29న చర్చలు జరపాలని కోరారు. వ్యవసాయ సంస్కరణల చట్టాలను రద్దు చేయడమే ప్రధాన ఎజెండాగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే, కేంద్రం డిసెంబర్ 30న మధ్యాహ్నం 2 గంటలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. రైతులతో చర్చల నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, మరో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశం కానున్నారు. రైతుల ఇష్యూపై చర్చించనున్నారు. మరోవైపు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులు భారీ టెంట్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. తమకు మద్దతిచ్చే వారి సంఖ్య పెరుగుతోంది కాబట్టి, అందుకు అనుగుణంగా కొత్త టెంట్లు వేస్తున్నారు. తాజాగా, సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారే కూడా రైతులకు మద్దతు ప్రకటించారు. రైతుల ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోకపోతే తాను జనవరి చివరిలో నిరాహార దీక్షకు దిగుతానని ప్రకటించారు. ఇదే తన చివరి నిరసన అవుతుందని కూడా హెచ్చరించారు. మహారాష్ట్రలోని అహ్మద్ నగర్‌లోని రాలేగాం సిద్ధిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను గత మూడేళ్లుగా రైతుల కోసం ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నామని చెప్పారు. అయితే, రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. 'ప్రభుత్వం కేవలం ఉత్తుత్తి హామీలు ఇస్తోంది. అందుకే వారి మీద నాకు నమ్మకం పోయింది. ఇప్పుడైనా కేంద్రం ఏం చేస్తుందో చూడాలి. వారు నెల రోజులు సమయం అడిగారు. అందుకే వారికి జనవరి చివరి వరకు అవకాశం ఇచ్చా. రైతుల డిమాండ్లు నెరవేరకపోతే నేను నిరాహార దీక్షకు కూర్చుంటా. అదే నా చివరి నిరసన అవుతుంది.' అని 83 ఏళ్ల అన్నా హజారే అన్నారు.

కేంద్ర సహాయ మంత్రి అశ్విన్ కుమార్ చౌబేకు కరోనా పాజిటివ్

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్): కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అశ్విన్ కుమార్ చౌబే కరోనా పాజిటివ్ బారిన పడ్డారు. వైద్య పరీక్షల్లో తనకు కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయినట్టు మంత్రి సోమవారంరోజు తెలిపారు. వైద్యుల సలహా మేరకు తాను హెూం ఐసోలేషన్‌లో ఉన్నానని, తన ఆరోగ్యం బాగుందని చెప్పారు. కరోనా లక్షణాలు కొద్దిగా కనిపించడంతో సోమవారం పరీక్ష చేయించుకున్నట్టు తెలిపారు. హెూం ఐసోలేషన్‌లో ఉంటూ వైద్యుల సలహా మేరకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నానని చెప్పారు. గత కొద్ది రోజులుగా తనను కలుసుకునేందుకు వచ్చిన వారు దయచేసి హెూం ఐసోలేషన్ పాటిస్తూ, పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కాగా, గత 24 గంటల్లో కొత్తగా 20,031 కొత్త కేసులు నమోదయ్యాయని, దీంతో మొత్తం కేసుల సంఖ్య 1,02,07,871కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. వీటిలో 2,77,301 యాక్టివ్ కేసులుండగా, 97,82,669 మందికి స్వస్థత చేకూరిందని, మృతుల సంఖ్యఅయ 1,47,901కి చేరిందని పేర్కొంది.

కాంగ్రెస్ నిరసన ర్యాలీలో స్పృహ తప్పిన నరసింఘా మిశ్రా

ఒడిశా,డిసెంబర్29(ఆర్ఎన్): ఒడిశాలో కాంగ్రెస్ చేపట్టిన నిరసన ర్యాలీలో ఆ పార్టీ సీనియర్ నేత నరసింఘా మిశ్రా స్పృహ తప్పి పడిపోయారు. భువనేశ్వర్‌లో ప్రకంపనలు సృష్టించిన చిట్ ఫండ్ స్కామ్ దర్యాప్తులో సీబీఐ అనుసరిస్తున్న తీరుకు వ్యతీరేకంగా కాంగ్రెస్ ధర్నా చేపట్టింది. ఈ కుంభకోణంలో అధికార పార్టీ బిజు జనతా దళ్ లీడర్లు ఉన్నట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ మధ్యనే ఆ పార్టీకి చెందిన కొంతమంది నేతలను సీబీఐ అరెస్ట్ కూడా చేసింది. అయితే సీబీఐ నిజాలు దాస్తుందంటూ కాంగ్రెస్ భారీ ర్యాలీ చేపట్టింది. కాంగ్రెస్ చేపట్టిన నిరసన ప్రదర్శనలో కాంగ్రెస్ సీనియర్ నేత నరసింఘా మిశ్రా కూడా పాల్గొన్నారు. రోడ్ షోలో భాగంగా సీబీఐ ఆఫీస్ ముందు ఆయన ప్రసంగించారు. సీబీఐ తీరుపై విమర్శలు కూడా చేశారు. బీజేడీ నేతల అరెస్ట్‌లో సీబీఐ జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఉన్నట్టుండి కుప్పకూలిపోయారు. దీంతో అక్కడున్నవారంతా ఒక్కసారిగా కంగారు పడ్డారు. మిశ్రాను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. చిట్ ఫండ్ కుంభకోణంపై కాంగ్రెస్ నిర్వహించిన ర్యాలీకి హాజరవ్వడానికి మిశ్రా.. వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చారు. దీనికి తోడు ఆయన డయాబెటిస్ పేషెంట్ కావడంతో నీరసించారు. ఆరోగ్యం సహకరించకున్నా కాంగ్రెస్ విన్నపం మేరకు రోడ్ షోలో పాల్గొని అస్వస్థతకు గురయ్యారు. రోడ్‌షోలో కూడా అగ్రెసివ్‌గా ఒడిశా అధికార పార్టీ, బీజేడీతో పాటు కేంద్ర ప్రభుత్వంపైనా నిప్పులు చెరిగారు మిశ్రా. అలా మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా కుప్పక

చారిత్రక సంక్షోభాలను అమెరికా ఎదుర్కొంటోంది

వచ్చే జనవరి నుంచి ఇక నిమిషం కూడా వృధా కాకూడదు

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్

వాషింగ్టన్,డిసెంబర్29(ఆర్ఎన్): అమెరికా నాలుగు చారిత్రక సంక్షోభాలను ఒకేసారి ఎదుర్కొంటోందని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన జో బైడెన్ అన్నారు. కొవిడ్-19తో పాటు వాతావరణ మార్పులు, ఆర్థిక వ్యవస్థ, జాత్యంహకారం వంటి సంక్షోభాలను దేశం ఎదుర్కుంటున్నట్టు జో బైడెన్ ఆదివారం చెప్పారు. 'అమెరికా ఒకేసారి నాలుగు సంక్షోభాలను ఎదుర్కొంటోంది. వచ్చే జనవరి నుంచి ఇక నిమిషం కూడా వృధా చేయడానికి లేదు. దీని కోసమే నేను, నా బృందం అధికార పగ్గాలు చేపట్టిన రోజు నుంచే ఏ విధంగా పనిచేయాలన్న దానిపై శ్రమిస్తున్నాం' అని జో బైడెన్ ట్వీట్ చేశారు. నవంబర్ మూడో తేదీన జరిగిన ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన జో బైడెన్ అమెరికాకు 46వ అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20న జో బైడెన్ అధికార పగ్గాలు చేపట్టనున్నారు. ఇప్పటికే జనవరి 20 నుంచి తాను చేయబోయే అనేక కార్యక్రమాల గురించి జో బైడెన్ స్పష్టత ఇచ్చారు. ముఖ్యంగా కరోనా అంశానికి బైడెన్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వనుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక కరోనా కేసులు, మరణాలు అమెరికాలోనే నమోదైన విషయం తెలిసిందే. థ్యాంక్స్ గివింగ్ కారణంగా అమెరికాలో కరోనా మరింత వ్యాప్తి చెందింది. ఇప్పుడు క్రిస్టమస్, న్యూ ఇయర్ సెలవుల కారణంగా వైరస్ విజృంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు వీలైనంత వరకు ప్రయాణాలు మానుకోవాలని సూచిస్తున్నారు.

బిజెపికి ఎంపీ మన్సూక్ వాసవా షాక్

పార్టీకి, ఎంపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన

అహ్మదాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): భారతీయ జనతా పార్టీకి ఎంపీ మన్సూక్ వాసవా షాకిచ్చారు. బహరూచ్ నియోజకవర్గానికి చెందిన ఆ ఎంపీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సీఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. పార్లమెంట్ సభ్యత్వం నుంచి కూడా తప్పుకోనున్నట్లు ఆ ఎంపీ తన లేఖలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. పార్టీ పట్ల ఇన్నాళ్లూ తాను ఎంతో నమ్మకంతో ఉన్నట్లు ఎంపీ మన్సూక్ తెలిపారు. పార్టీ సిద్ధాంతాల కోసం కట్టుబడి ఉన్నానని, కానీ మనిషిగా కొన్ని తప్పులు చేశానని, అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఎంపీ మన్సూక్ తన లేఖలో తెలిపారు. లోక్‌సభ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు తాను ఎంపీ పోస్టు నుంచి కూడా తప్పుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎంపీ మన్సూక్ వాసవా ఓ గిరిజన నేత. అయితే ఇటీవల తరుచూ వార్తల్లోకి ఎక్కారు. గుజరాత్‌లో గిరిజన మహిళలు అపహరణకు గురవుతున్నారని ఆయన ఇటీవల సీఎం విజయ్ రూపానీకి లేఖ రాశారు. దీనితో పాటు స్టాచ్యూ ఆఫ్ యూనిటీ అంశం గురించి కూడా ప్రధాని మోదీకి ఆయన లేఖ రాసినట్లు తెలుస్తోంది. స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ఏర్పాటు చేయాలనుకుంటున్న ఎకో సెన్సిటివ్ జోన్‌ను రద్దు చేయాలని ఎంపీ మన్సూక్ ఇటీవల ప్రధాని మోదీకి లేఖ రాశారు.

రైతులను నిండా ముంచిన చంద్రబాబు

జూమ్‌కు దగ్గరగా..భూమిక దూరంగా బాబు

రైతు భరోసా కార్యక్రమంలో సిఎం జగన్ సెటైర్లు

అమరావతి,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): వైఎస్సార్ రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం, నివర్ తుపాను నష్ట పరిహారం చెల్లింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత చంద్రబాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నివర్ నష్టపరిహారం ఇస్తామని ఇప్పటికే పలుమార్లు చెప్పామని గుర్తు చేశారు. అయినా కూడా చంద్రబాబు ప్రతిపక్షనేతగా బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పుత్రుడిని, దత్తపుత్రుడిని ఒక్క రోజు ముందు చంద్రబాబు రోడ్డు మీదకు పంపారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు జూమ్‌కు దగ్గరగా.. భూమికి దూరంగా ఉంటున్నారని సీఎం జగన్ సెటైర్లు వేశారు. వక్రబుద్ధితో చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.87,612 కోట్లు రైతుల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి రైతులను నిలువునా ముంచిందని అన్నారు. కేవలం రూ.12 కోట్లు కూడా ఇవ్వలేదని ఈ విషయాన్ని స్వయంగా ఆర్బీఐ చెప్పిందని సీఎం అన్నారు. ధాన్యం, విత్తనం, ఇన్సూరెన్స్, విద్యుత్ బకాయిలు, సున్నా వడ్డీ రుణాలను చంద్రబాబు ఎగ్గొట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా చెల్లించామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆత్మహత్య చేసుకున్న 434 కుటుంబాలకు సాయం చేశామని చెప్పారు. దాంతోపాటు గత ప్రభుత్వం పెట్టిన సున్నా వడ్డీ బకాయిలు రూ.904 కోట్లు తీర్చామని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం సేకరణ బకాయిలు రూ.960 కోట్లు కూడా చెల్లించామని అన్నారు. కాగా, వైఎస్సార్ రైతుభరోసా పీఎం కిసాన్ పథకం మూడోవిడత నిధులు, అక్టోబరులో వచ్చిన నివర్ తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) కింద ఇస్తామన్న నిధుల్ని ప్రభుత్వం మంగళవారం జమచేసింది. వైఎస్సార్ రైతుభరోసా?పీఎం కిసాన్ మూడోవిడత కింద రూ.1,120 కోట్లు, నివర్ తుపాను కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.646 కోట్లను చెల్లించింది.

కొత్త ఏడాదిలో పెరగనున్న కార్ల ధరలు

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): కొత్త సంవత్సరంలో కొత్త కార్లు, టూ వీలర్ల ధరలు కూడా భయపెట్ట బోతున్నాయి. జనవరి ఒకటి నుంచి టూ వీలర్, కార్ల ధరలు పెరగనున్నాయి. ఆటోమొబైల్ కంపెనీలు ధరలు పెంచడానికి రెడీ అయ్యాయి. ఏటా జనవరిలో కార్ల ధరలు పెరుగుతాయి. కానీ, ఈ సారి కోవిడ్ కష్టాలు కూడా తోడై మరింత ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. దేశంలో అతి పెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ.. మోడల్‌లను బట్టి రేట్లు పెంచనుంది. ఇండియాలో తమ కార్ల ధరలు పెంచనున్నట్లు ఇప్పటికే ఎంజీ మోటార్స్ ప్రకటించింది. హ్యుండయి, హోండా, మహీంద్రా, ఫోర్డ్, ఫోక్స్ వాగన్, నిస్సాన్ కంపెనీలు కూడా రేట్లు పెంచుతామని ప్రకటించేశాయి.

ములుగు జిల్లాలో ప్రతి ఎకరాకు గోదావరి నీరు

వ్యవసాయాన్ని పండగ చేస్తున్న సిఎం కెసిఆర్

రైతువేదికలు సంక్షేమానికి చిహ్నాలన్న మంత్రి సత్యవతి

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలో రైతువేదికను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): వ్యవసాయాన్ని పండుగ చేసి, రైతును రాజు చేసే లక్ష్యంలో భాగంగా ఈ రైతు వేదికల ఏర్పాటుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. రైతువేదికలు రైతుల సంక్షేమానికి చిహ్నాలు అని చెప్పారు.

ములుగు జిల్లాలోని ప్రతి ఎకరాకు గోదావరి నీళ్లు అందిస్తామని మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. గోవిందరావుపేట మండలం చల్వాయిలో రూ. 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. జిల్లాలోని పాలెం వాగు నిర్మానానికి రూ. 5 కోట్లు కేటాయించాం.. ఈ వాగు ద్వారా 5 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. మొండి కుంట వాగు ద్వారా కూడా నీరు వస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో ములుగు జిల్లా రైతు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి సత్యవతి రాథోడ్ హామీ ఇచ్చారు. అంతకుముందు

జిల్లాలో మహిళల సమస్యలన్నింటికీ పరిష్కారంగా పని చేసే సఖీ కేంద్రానికి రూ. 49 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే భవనానికి మంత్రి సత్యవతి రాథోడ్ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 27.5 లక్షల వ్యయంతో నిర్మించిన గిరి బ్రాండ్ శానిటరీ నాప్కిన్స్ యూనిట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ యూనిట్ గిరిజన మహిళల ఆధ్వర్యంలో నడవనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే సీతక్క, జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఏటూరు నాగారం ఐటీడీఏ పీవో హన్మంతు జండగే, ఎస్పీ సంగ్రామ్ సింగ్, స్థానిక జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

మహిళా బిల్లును గట్టెక్కించలేక పోయిన 2020

తలాక్ స్ఫూర్తితో మహిళా బిల్లును తీసుకుని రావాలి

మహిళా నేతల విస్తృతాభిప్రాయం

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): ఈ యేడాది కూడా మహిళా బిల్లకు మోక్షం దక్కలేదు. కొత్త పార్లమెంట్ భవనం నిర్మించబోతున్నారు. మరోవైపు పార్లమెంట్ సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అలాగే జమిలి ఎన్ఇనకల జపం చేస్తున్నారు. అయితే మహిళా బిల్లు గురించి అధికార వివక్షాలు మాట్లాడడం లేదు. మహిళాబిల్లుకు ట్రిప్ తలాక్ బి÷-లలు స్ఫూర్తి కావాలని, ఇదే స్ఫూర్తితో మహిళా బిల్లురు గట్టెక్కించడం ద్వారా బిజెపి తన సచ్ఛీలతను రుజువు చేసుకోవాలని గతంలో మహిళా సభ్యులు కోరారు. ఎంతోకాలంగా ఈ బిల్లు అటకెక్కింది. మహిళలకు చట్టసభల్లో గౌరవం దక్కేలా మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి. అప్పుడే మనం వారిని తల్లిలాగా, చెల్లిలాగా, ఓ అక్కలాగా గౌవించుకోగలం. అయితే మోడీ అధికారంలోకి వచ్చి ఆరేళ్లయినా దీనిపై ఎలాంటి చర్చా సాగడం లేదు. కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న తరుణంలో 2020లో కూడా దీనిపై ఎక్కడా చర్చ సాగలేదు. కేంద్రప్రభుత్వం ఇదొక అవకాశంగా తీసుకుని మహిళలకు పక్కాగా చట్టాలను రూపొందించి సమానంగా అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. ఇందులో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గరాదు. ఇలా చేస్తేనే వారిని గౌరవించు కున్న వారం అవుతాం. తలాక్ మాదిరి మహిళా బిల్లులను ఆమోదిస్తే సమాజంపైనే కాక, దేశ రాజకీయాలపై కూడా రాబోయే రోజుల్లో దాని ప్రభావం ఉంటుంది. మహిళలను గౌరవించుకుని, వారికి అత్యున్నత స్థానం ఇచ్చుకుని మన స్థాయిని పెంచుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఎక్కడైతే మహిళలు గౌరవం పొందుతారో అక్కడ దేవతలు ఉంటారని చెప్పుకున్న ఘన వారసత్వం కలిగిన దేశం మనది. అలాంటి దేశంలో మహిళలకు కులం,మతం పేరుతో చట్టాలు, సంప్రదాయాల పేరుతో హింసలు సాగడం సరికాదు. ఈ దేశంలో నివసించే మహిళలకు ఒకే చట్టం ఉండాలి. వారికి సమమైన గౌరవం దక్కాలి. వారి గౌరవానికి లోటు రాకుండా చూసుకోవాలి. అప్పుడే మన ఘన వారసత్వానికి గౌరవం దక్కుతుంది. ఇదే అదనుగా మహిళలు ఏమతం, కులం,ప్రాంతం వారైనా వారిని భారతీయులుగానే భావించాలి. వారికి సమాన హక్కులకు సంబంధించి కఠిన చట్టాలు చేయాలి. ఏకబిగిన ఏకపక్షంగా ముమ్మారు తలాక్‌చెప్పేసే తలాక్ విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతున్న వేళ ట్రిపుల్ తలాక్‌కు పార్లమెంట్ చట్టం చేసింది. దీంతో అనేకమంది ముస్లిం మహిళలు వీధులక్కో వచ్చి తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఇప్పుడు లోక్‌సభలో మహిళా బిల్లు ఆమోదం పొందిన తరవాత కూడా అదే ఆనందం వ్యక్తం చేశారు. మహిళా బిల్లును కూడా తీసుకుని వస్తే మొత్తం మహిళా సమాజమే ఆనందిస్తుంది. మహిళల భద్రత, వారి రక్షణ లక్ష్యంగా చట్టాలను రూపొందించుకోవాలి. ఇప్పటికే సమాజంలో మహిళలను ఆటవస్తువుగా చూస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ లాంటి ప్రాంతాల్లో వారిని వ్యవభిచార కూపాల్లోకి నెట్టడం, పేద మహిళలను అరబ్‌షేక్‌లకు పెళ్లిళ్ల పేరుతో కట్టబెట్టడం చేస్తున్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ఈ దేశంలో విస్తృత వినియోగంలో ఉంటూ, అధికంగా దుర్వినియోగం కూడా అవుతున్న విధానం తలాక్ ఎ బిద్దత్. మొత్తంగా సుప్రీం దీనిని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు ఓ అవకాశంగా కేంద్రం భావించింది. మోడీ ప్రభుత్వం ఇందుకు చట్టాకోసం పూనుకోవడంతో చరిత్రలో నిలిచిపోతుంద నడంలో సందేహం లేదు. అలాగే మహిళా బిల్లును కూడా తీసుకుని రావాలని బిజెపిక చెందిన మహిళా నేతలు కూడా కోరుకున్నారు. అయినా ఈ యేడు దానికి మోక్షం కలగలేదు.

హైవేలపై మరింత సులువుగా ప్రయాణం

ఫాస్టాగ్‌తో క్యూ లైన్లకు ఇక చెక్

న్యూఢిల్లీ,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): మరో రెండు రోజుల్లో టోల్ గేటు నుంచి ప్రయాణించాల్సి వస్తే ఫాస్ట్ టాగ్ ఉండాల్సిందే కేంద్రం తీసుకున్న నిర్ణయంతో తరచూ ప్రయానం చేయాల్సిన వారు..అప్పుడప్పుడు ప్రయాణం చేయాల్సిన వారు కూడా దీనిని తీసుకోవడానికి ముందుకు వస్తున్నారు. గతంలో తీసుకున్న నిర్ణయం కారణంగా ఇప్పటికే 60శాతం మంది ప్రజలు ఫాస్ట్ ట్యాగ్ సిద్ధం చేసుకున్నారు. మిగతా వారు కూడా ఈ రెండురోజుల్లో పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. మరో రెండు రోజుల్లో కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టబోతున్న వేళ వాహనదారులకు ఇది కీలకం కానుంది. జనవరి 1 నుంచే అవి అవి అమల్లోకి రానున్నాయి.. న్యూఇయర్ మొదటి రోజు నుంచే చాలా మార్పులు రాబోతున్నాయి.. టోల్ గేట్ దగ్గర క్యాష్ కట్టేసి వెళ్లిపోయేవాళ్లకు ఇకముందు అలాంటి అవకాశం లేదు.. టోల్టేట్ దగ్గర డబ్బులిస్తే తీసుకోరు. నో క్యాష్.. అలాగని కార్డు పేమెంట్ కు కూడా అవకాశం లేదు.. టోల్ ప్లాజా గేటు తెరుచుకోవాలంటే మన దగ్గర ఫాస్టాగ్ ఉండాల్సిందే. కారు రిజిస్ట్రేషన్ నంబర్, బ్యాంక్ ఎకౌంట్‌ని అనుసంధానం చేసి ఆ వివరాలకు సంబంధించిన స్టిక్కర్ ని కారు విండ్ స్క్రీన్ పై అతికిస్తారు. దానిని, టోల్ గేట్ దగ్గరకు వెళ్లగానే స్కానర్లు ఎకౌంట్ లో డబ్బుల్ని ఆటోమేటిగ్గా తీసేసుకుంటాయి. ఓ రకంగా డెబిట్ కార్డు లాంటిదన్నమాట. భారీ క్యూలకు చెక్ పడుతుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఫ్యూయల్ కూడా ఆదా అవుతుంది. జనవరి 1 తర్వాత అన్ని ఫోర్ వీలర్లకు ఫాస్టాగ్ కచ్చితంగా ఉండాల్సిందనని కేంద్రం ఇప్పటికే ఆదేశాలిచ్చేసింది. 2016లోనే ఫాస్టాగ్ వచ్చినా, అనేక వాయిదాల తర్వాత ఇప్పుడు

తిరుపతి ఉప ఎన్నికపై బిజెపి ఫోకస్

ఇక్కడ గెలవడం ద్వారా బలపడాలన్నదే ఆశ

తమ ఓటుబ్యాంక్‌కు ఢోకా లేదన్న భావనలో అధికార వైకాపా

టిడిపి ఓటు బ్యాంకును కొల్లగొట్టేందుకు బిజెపి మాస్టర్ ప్లాన్?

అమరావతి,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో బలంగా ఉన్న రెండు ప్రాంతీయ పార్టీల బలహీనతలను ఆసరాగా చేసుకుని ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడానికి కమలనాథులు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఇందుకోసం తిరుపతి లోక్‌సభ స్థానానికి జరగనున్న ఉపఎన్నికను వేదికగా మార్చుకోబోతున్నారని చెబుతున్నారు. తిరుపతిలో తెలుగుదేశం పార్టీని తృతీయసానంలోకి నెట్టడానికై రూపొందించిన వ్యూహంలో భాగంగా జనసేన సహకారం తీసుకోబోతున్నారు. ఒకే దెబ్బతో అటు వైకాపాను,ఇటు టిడిపిని దెబ్బ కొట్టేందుకు బిజెపి ఎత్తులు వేస్తోంది. ప్రధాన ప్రతిపక్షంగా ఎదగడానికి భారతీయ జనతాపార్టీ భారీ వ్యూహంతో ఉన్నట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీని పక్కకు నెడితే ఇక తదుపరి అధికారం తమదే అన్న ఆలోచనలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. తెలంగాణలో ప్రతిపక్షమైన కాంగ్రెస్‌ను తృతీయస్థానంలోకి నెట్టి అధికార టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామేనని రుజువు చేసుకున్న బిజెపి ఏపీలో కూడా ప్రత్యామ్నాయంగా ఎదగడం కోసం మెట్లను సిద్ధం చేసుకుంటోంది. రాష్ట్రంలో బీజేపీ బలం నామమాత్రమే అయినా తిరుపతిలో దాని మిత్రపక్షమైన జనసేన కలసి గెలవాలని అనుకుంటోంది. ఈ కారణంగా తిరుపతి నుంచి తమ పార్టీ పోటీ చేస్తుందని జనసేనాని పవన్ కల్యాణ్ బీజేపీ పెద్దల వద్ద ప్రతిపాదించారు. అయితే, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగడానికి వ్యూహరచన చేసుకున్న కమలనాథులు పవన్ కల్యాణ్ ప్రతిపాదనను పక్కనపెట్టి, తిరుపతిలో తామే పోటీ చేయడానికి దాదాపుగా నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి చెందిన ముఖ్యులు కొన్ని వారాలుగా తిరుపతిలో మకాం వేసి పార్టీని బలోపేతం చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తిరుపతిలో బీజేపీ పోటీ చేయడం దాదాపుగా ఖాయమైంది. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీని దెబ్బతీస్తే ఇక వైకాపాను ఢీకొన వచ్చన్నది ఆ పార్టీ నేతల ఆలోచనగా ఉంది. అందుకే పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకోవడానికై వ్యూహాన్ని రూపొందించుకుని, తిరుపతిలో అమలు చేయబోతున్నామని బీజేపీ రాష్ట్ర నాయకులు చెబుతున్నారు. తెలంగాణలో బీజేపీ బలపడటానికి కెసిఆర్ విధానాలే దోహదపడ్డాయి. ఇప్పుడు ఎపిలోనూ జగన్ తిలోదక విధానాలు తమకు కలసి వస్తాయని భావిస్తున్నారు. ఇకపోతే టిడిపి అంటే గిట్టని వారు పరోక్షంగా బిజెపికి సహకరించడానికి సిద్ధమైనట్టు చెబుతున్నారు. తిరుపతిలో తెలుగుదేశం పార్టీని అడుగడుగునా అడ్డుకుంటారన్న ధీమాలో ఉన్నారు. తాము అనుకున్నది అన్నుకున్నట్టు జరిగితే తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు తమవైపు మళ్లుతుందని భావిస్తున్నారు. తిరుపతిలో తెలుగుదేశం పార్టీని దెబ్బతీయగలిగితే ఆ తర్వాత ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు తమ పార్టీలో చేరిపోతారని, అదే జరిగితే తాము ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగడం అసాధ్యం కాదని కమలనాథులు భావిస్తున్నారు. నిజానికి రాజకీయాలలో ఏదీ అసాధ్యం కాదు. తెలుగుదేశం పార్టీ ఉన్నపళంగా బలహీనపడిపోయి బీజేపీ బలం పెంచుకునే అవకాశాలు వచ్చినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. మున్ముందు ఏం జరుగుతుందో తెలియదు. ఎన్నికల్లో ఎప్పుడు ఏ మాయ జరిగినా జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రణాళిక సక్సెస్ అవుతుందా అన్నది తిరుపతి ఉప ఎన్నిక ఫలితం తేల్చనుంది. బీజేపీ బలపడితే తనకు రాజకీయంగా కలిగే నష్టం కూడా ఏమీ ఉండదని సిఎం జగన్ వర్గం భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుల, మత రాజకీయాలు ప్రధానంగా రాజ్యమేలుతున్నాయి. ఈ కారణంగా రాష్ట్రంలో బీజేపీ బలపడినా, తన ఓటుబ్యాంకు మాత్రం చెక్కుచెదరదని జగన్ భావిస్తున్నారు. వైసీపీకి మద్దతుగా నిలుస్తున్న ముస్లింలు, క్రైస్తవులు, రెడ్డి సామాజికవర్గానికి చెందినవారు ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీ వైపు చూడరన్న ధీమా ఆ పార్టీలో ఉంది. దీనికితోడు తమ ఓటుబ్యాంకును పదిలం చేసుకోవడానికి పేదల మనస్తత్వాన్ని బాగా తెలిసిన జగన్ రెడ్డి తనదైన శైలిలో నగదు పంపిణీ పథకాలకు రూపకల్పన చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఏర్పాటు చేసుకున్న ఓటుబ్యాంకు ప్రత్యేకమైనది. తాజాగా ప్రాంతాలవారీగా కూడా ప్రజలను విడదీసే ప్రయత్నాలను ముమ్మరం చేసినందున బీజేపీ గానీ, మరో పార్టీ వచ్చినా గానీ తనకు ఎలాంటి ముప్పు ఉండదని జగన్ బలంగా నమ్ముతున్నారు. ఈ కారణంగా తెలుగుదేశం స్థానంలో బీజేపీ రాజకీయ శక్తిగా బలపడినా ఫర్వాలేదని జగన్ భావిస్తున్నారు.

ఎపి రైతులకు మరో శుభవార్త

ఖాతాల్లో నేరుగా రైతుభరోసా డబ్బు జమ

క్యాంపు కార్యాలయంలో ప్రారంభించిన సిఎం జగన్

అమరావతి,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వారికి మరో కానుక అందించింది. అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో మంగళవారం రూ.1,766 కోట్లను జమచేసింది. వైఎస్సార్ రైతుభరోసా పీఎం కిసాన్ పథకం మూడోవిడత నిధులు, అక్టోబరులో వచ్చిన నివర్ తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీ కింద ఇస్తామన్న నిధుల్ని ప్రభుత్వం జమచేసింది. వైఎస్సార్ రైతుభరోసా పీఎం కిసాన్ మూడోవిడత కింద రూ.1,120 కోట్లు, నివర్ తుపాను కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.646 కోట్లను చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేర్కొన్నారు. కంప్యూటర్‌లో మీట నొక్కి చెల్లింపుల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ.. మరో శుభకార్యానికి ఈరోజు శ్రీకారం చుట్టామన్నారు. రైతుల ఖాతాల్లో రూ.1,766 కోట్లు జమ చేస్తున్నాం. మూడో విడత రైతు భరోసాగా రూ.1,120 కోట్లు, నివర్ తుపాను పరిహారం కింద రూ.646 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేస్తున్నాం. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు రావాలనేదే మా లక్ష్యం. గత ప్రభుత్వం రూ.87,612 కోట్లు రైతుల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి రైతులను నిలువునా ముంచింది. కేవలం రూ.12 కోట్లు కూడా ఇవ్వలేదని స్వయంగా ఆర్బీఐ చెప్పింది. ధాన్యం, విత్తనం, ఇన్సూరెన్స్, విద్యుత్ బకాయిలు, సున్నా వడ్డీ రుణాలు ఎగ్గొట్టారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా చెల్లించాం. గత ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకున్న 434 కుటుంబాలకు సాయం చేశాం. వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రూ.13,101 కోట్లు అందించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలకు రూ,13,500 ఇస్తున్నాం. కౌలు రైతులకు, అటవీ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు సాయం చేశామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన సున్నా వడ్డీ బకాయిలు రూ.904 కోట్లు తీర్చాం. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద ఈ ఖరీఫ్‌కు రూ.510 కోట్లు ఇచ్చాం. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కోసం రూ.1,968 కోట్లు చెల్చించాం. భారీ వర్షాలు, తుపాను పరిహారం రూ.1,038 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం సేకరణ బకాయిలు రూ.960 కోట్లు చెల్లించాం. ఉచిత విద్యుత్, ఆక్వా రైతుల బాగు కోసం రూ.17,430 కోట్లు ఖర్చు చేశాం. ఉచిత విద్యుత్ పగటి పూట ఇవ్వడం కోసం రూ.1700 కోట్లు వెచ్చించాం. విత్త నాల సబ్సిడీ కింద రూ.383 కోట్ల బకాం ఖులు కూడా చెల్లించాం. అధికార ంలోకి రాగానే శనగ రైతులకు రూ.300 కోట్లు బోనస్ ఇచ్చాం' అని సీఎం జగన్ పే ర్కొన్నా రు. కాగా, ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని 51.59 లక్షల రైతులు లబ్ది పొందనున్నారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు, సీఎస్ నీలం సాహ్ని, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితని కలిసిన సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు

ఎమ్మెల్సీ కవితను కలిసిన సర్పంచ్‌ల ఫోరమ్ సంఘం నేతలు

నిజామాబాద్,డిసెంబర్29: జిల్లా సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఆరేండ్లుగా గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ సర్పంచ్‌లకు అండగా నిలుస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా సర్పంచ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

సర్పంచ్‌లు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సర్పంచ్‌లు పలు వినతులను ప్రస్తావించగ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన కవిత హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అసోల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యెడ్ల రాజేశ్వర్ రెడ్డి, ఇతర ప్రతినిధ

యువకులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలే పునాది

ఎస్ఐ రాంచంద్రం

-రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌కు క్రీడాకారుల ఎంపిక ప్రారంభం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి): యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వేములవాడ టౌన్ ఎస్ఐ రాం చంద్రం అన్నారు . జయశంకర్ భూపాలపల్లి లో జరిగే రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు తోట రామ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి క్రీడాకారులను మంగళవారం టి ఆర్ కే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ ఎస్ఐ రామచంద్రం హాజరై క్రీడాకారుల ఎంపికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు క్రీడా రంగానికి సముచిత స్థానం కల్పిస్తూ వారి పిల్లలను యువతులను పాలుపంచుకునేలా చేయవలసిన బాధ్యత మనందరిపై ఉంది.మనిషి మానసిక, శారీరక ఆరోగ్యానికి క్రీడలే పునాది అని పేర్కొన్నారు ట్రస్ట్ డైరెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ యువకులు తమ సమయాన్ని సోషల్ మీడియాలో నే కాకుండా...క్రీడ రంగాల్లో కూడా రాణించాలని, క్రీడలతో యువకులకు గుర్తింపుతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. యువకులు చెడు వ్యసనాలు, ధూమపాన లతో తమ జీవితాలను కోల్పోతున్నారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక వ్యాయామం కూడా కలుగుతుందన్నారు. యువకులకు ప్రోత్సహిస్తూ వారికి ఉద్యోగాలు రావడానికి ఎంతో ప్రోత్సహిస్తున్న యువ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. అలాగే యువకులకు క్రీడలపై ఆసక్తి కలిగే విధంగా ప్రతి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ రంగంలోనే కాకుండా వాలీబాల్ కబడ్డీ తదితర క్రీడలకు ఎస్సై రామచంద్రంగారి ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు.

ఈ ఎంపిక కార్యక్రమానికి మొత్తం 126 మంది క్రీడాకారులు రావడం చాలా అభినందనీయం అన్నారు. జనవరి 5వ తేదీ వరకు ఈ ఎంపిక ప్రక్రియ ఇలాగే కొనసాగుతుందని ఆసక్తిగల యువకులు జూనియర్ కళాశాల మైదానం వచ్చి వారి పేర్లను నమోదు చేసుకుని ఎంపిక ప్రక్రియలో



పాల్గొనాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి రామచంద్రం, యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్, ఉమ్మడి కరీంనగర్ టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు రాతిపతి, అర్జున్, ప్రతాప్, అజయ్, రాము, ఫసి ఉల్లా,

టి ఆర్ కె ట్రస్టు వర్కింగ్, ఎంక్వయిరీ టీం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామంలోకి వస్తే బూట్లతో స్వాగతం పలుకుతాం

బీజేపీ నాయకులకు హర్యానాలో ఓ గ్రామస్థుల హెచ్చరిక

చండీగఢ్,డిసెంబర్29(ఆర్ఎన్): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలంటూ ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతు పెరుగుతోంది. ఇప్పటికే పలు రంగాలకు చెందిన ప్రముఖులు రైతుల ఉద్యమానికి అండగా నిలవగా, తాజాగా హర్యానాలోని కదీరాబాద్ గ్రామస్థులు అన్నదాతలకు మద్దతు పలికారు. అధికార బీజేపీ, దాని మిత్ర పక్షాలతోపాటు ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, డిప్యూటీ సీఎం దుష్యంత్ చౌతాలాను బాయ్‌కాట్ చేస్తున్నట్టు గ్రామస్థులు ప్రకటించారు. ఆయా పార్టీల నాయకులు గ్రామంలోకి వస్తే పూలదండలతో కాకుండా బూట్లతో స్వాగతం పలుకుతామని హెచ్చరించారు. తాజాగా జరిగిన పంచాయతీ సమావేశంలో గ్రామస్థులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీలు, నాయకులను బాయ్‌కాట్ చేస్తున్నట్టు గ్రామ ముఖ ద్వారం వద్ద బ్యానర్ ఏర్పాటు చేశారు. ఎవరైతే రైతుల ప్రయోజనాలకు అనుకూలంగా మాట్లాడతారో వారినే గ్రామంలోకి అనుమతిస్తామని ఆ బ్యానర్‌లో రాశారు. రైతులపై దుష్ప్రచారం చేస్తూ, రైతు ఉద్యమంలో చీలికలు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ నేతలపై తమకు కోపంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నవారు రైతులను ఉగ్రవాదులుగా, ఖలిస్థానీలుగా అభివర్ణిస్తున్నారని మండిపడ్డారు. రైతులను వారు అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమం చేస్తున్న రైతుల్లో చీలికలు తెచ్చేందుకు హర్యానా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

భారతీయ వైవాహికబంధం ప్రపంచానికే దీపస్తంభం..!

బతుకు బండికి జత ఏడ్లే భార్యాభర్తలు. సంసార బండిలో పయనించేది పిల్లలు మరియు వృద్ధులు. ఇద్దరు దంపతులు సమన్వయంతో లాగితేనే సంసారం సాఫీగా సాగేది. ఆలుమగల మధ్య అవగాహన లోపిస్తే, కుటుంబ దీపం మసక బారుతుంది. పిల్లలు మానసికంగా కుంగిపోతారు. వృద్ధులు మృత్యువును స్వాగతిస్తారు. భార్యాభర్తల విభేదాలు హద్దు మీరితే వివాహబంధం పలుచ బడుతుంది. తేగే దాక లాగితే విడాకులే శరణ్యం అవుతాయి. హిందూ సమాజంలో దాగివున్న పవిత్ర నాగరికత సాక్షిగా ప్రపంచవ్యాప్తంగా ఇండియాలో వివాహ మహోత్సవానికి ఎంతో ప్రాధాన్యత, విలువ మరియు గౌరవం ఉంటుంది. వైవాహిక జీవిత విలువలను దైవస్వరూపంగా పాటిస్తారు. ప్రపంచ దేశాల్లో విడాకులు అతి తక్కువగా ఉన్న దేశంగా హిందూస్థాన్‌కు పేరుంది. ఇండియాలో విడాకుల రేటు కనిష్టంగా 1 శాతం ఉండగా, గరిష్టంగా బెలారస్ దేశంలో 68 శాతం నమోదవుతున్నది. విడాకుల రేటులో ఇండియా 1 శాతంతో అతి కనిష్టంగా నిలువగా, చైనా 2.2 శాతం, ఇటలీ 2.7 శాతం, కెన్యా 15 శాతం, బ్రెజిల్ 21 శాతం, ఆస్ట్రేలియా 38 శాతం, స్విస్ 40 శాతం, జర్మనీ 41 శాతం, కెనడా 45 శాతం, అమెరికా 49 శాతం, యూకె/న్యూజిలాండ్ 53 శాతం, బెల్జియం 56 శాతం, స్వీడెన్ 64 శాతం, రష్యా 65 శాతం మరియు అత్యధికంగా బెలారస్ 68 శాతంగా ఉన్నది. ప్రపంచవ్యాప్తంగా విడాకుల రేటు 1960లో 12 శాతం, 1980లో 26 శాతం, 2000లో 35 శాతం, 2010లో 41 శాతం మరియు 2017లో 44 శాతం (విడాకుల రేట్లు) నమోదయ్యాయి. 1960 నుండి నేటి వరకు విడాకులు 251.8 శాతం పెరగడం చూడవచ్చు.

ఇండియాలో పూర్వ దశాబ్దాలతో పోల్చితే నేడు విడాకుల రేటు కొంత పెరగడం గమనించబడింది. భారత్‌లో విడాకులకు ముఖ్య కారణాలుగా వివాహేతర సంబంధాలు, ఒకరి మీద మరొకరికి విశ్వాసం లేక పోవడం, సంక్షోభాలు మరియు మొండి వాదనలు, బాల్య వివాహాలు, ఆర్థిక సమస్యలు, సంపత్సరాలుగా దంపతులు విడి విడిగా జీవించడం, లైంగిక సమస్యలు, దురలవాట్లు, గృహ/భౌతిక హింస, అంటువ్యాధులు, మానసిక వైకల్యం, మత మార్పిడి, అహంభావ ధోరణి, సర్దుకున గుణం లేక పోవడం వంటివి చెప్పవచ్చు. ఇండియాలో 1.36 మిలియన్ల విడాకులు తీసుకున్న ప్రజలు ఉన్నారు. సహజీవనం మరియు సింగిల్ పేరెంట్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వివాహితుల్లో 0.24 శాతం మరియు జనాభాలో 0.11 శాతం విడాకులు తీసుకున్న జనులున్నారు. 2001లో 4,68,593 మందికి వివాహం జరుగగా, 3,331 మంది విడాకులతో విడిపోవడం జరిగింది. విడాకులు తీసుకున్న వారిలో పురుషుల కన్న స్త్రీల సంఖ్య ఎక్కువగా నమోదైంది. ఈశాన్య రాష్ట్రాలలో మిజోరామ్ (6.34 శాతం), మేఘాలయ(4.11 శాతం), సిక్కిం(2.16 శాతం), కేరళ(1.59 శాతం) మరియు మణిపూర్(1.32 శాతం)లలో విడాకుల శాతం అధికంగా ఉంది. పెద్ద రాష్ట్రాలలో తమిళ్‌నాడు(1.22 శాతం), మహారాష్ట్ర(1.08 శాతం), వెస్ట్ బెంగాల్(1.02 శాతం), ఆంధ్రప్రదేశ్(1.12 శాతం) మరియు గుజరాత్(1.08 శాతం) విడాకుల్లో ముందున్నాయి. 1988లో ప్రతి వెయ్యి మందిలో 0.50 విడాకులు జరుగగా, 2019లో విడాకులు 13 (ప్రతి 1000కి) వరకు పెరగాయని ఐరాస నివేదికలు తెలుపుతున్నాయి. గ్రామీణం కన్న పట్టణాల్లో విడాకులు ఎక్కువ జరుగుతున్నాయి. మధ్య తరగతి కుటుంబాలు మరియు విద్యాధికుల్లో విడాకులు అధికంగా నమోదు అవుతున్నాయి. భారతీయుల్లో విడాకులనేది ఓ దురాచారంగా గుర్తించబడింది. విడిపోవడం అనేది ఓ సామాజిక అవమానంగా మరియు చెడు సంస్కృతిగా భావించబడుతున్నది. వ్యభిచారం/వివాహేతర సంబంధాలు/అవిశ్వాసం కారణంగా 27 శాతం, గృహహింసతో 17 శాతం, కుటుంబ సంక్షోభంతో 13 శాతం, దురలవాట్లతో 6 శాతం, వర్క్‌హాలిజంతో 6 శాతం మరియు ఇతర కారణాలతో 31 శాతం విడాకులు జరుగుతున్నాయి. వివాహేతర సంబంధాల్లో పురుషులు 75 శాతం మరియు స్త్రీలు 25 శాతం విడాకులు తీసుకోవడం గమనించారు. 10 -15 సంవత్సరాల వైవాహిక జీవితం తరువాత విడాకులు తీసుకున్న వారు 53 శాతం మరియు 5 - 10 సంవత్సరాల తరువాత 40 శాతం విడాకులు జరిగాయి. 5 సంవత్సరాల లోపు మరియు 20 సంవత్సరాలకు పైగా వైవాహిక జీవితం గడిపిన వారిలో విడాకులు చాలా అరుదుగా కనిపిస్తున్నది.

భారత్‌లో హిందూ, బుద్ధిజమ్, సిక్ మరియు జైన్‌లకు హిందూ వివాహ చట్టం-1955 ప్రకారం విడాకులు అమలు అవుతున్నాయి. ముస్లిమ్‌ల విడాకులు ముస్లిమ్ వివాహ చట్టం-1939, పార్సీలకు పార్సీ వివాహ మరియు విడాకుల చట్టం-1936, క్రిస్టియన్లకు భారతీయ విడాకుల చట్టం-1869 మరియు కులమతాంతర వివాహాలకు ప్రత్యేక వివాహ చట్టం-1954 చేయబడ్డాయి. ఇతర కారణాలతో పోల్చితే ఉభయుల అంగీకారంతో విడాకులు తీసుకోవడం సులభంగా జరుగుతుంది. భారతదేశంలో అరేంజిడ్ మ్యారేజ్‌లు, మూడు ముళ్ళ వివాహబంధం పట్ల పవిత్ర భావన, పితృస్వామ్య వ్యవస్థ, వివాహిత ఇంటికి పరిమితం కావడం, సామాజిక విలువలు మరియు నమ్మకాలు, గ్రామ పంచాయతీల తీర్పులు, విడాకులతో సామాజిక చులకన భావన, సర్దుకుపోయే గుణం, లింగ అసమానతలు, పెద్దల మాటలు వినడం వంటి కారణాలతో విడాకుల రేటు తక్కువగా నమోదు అవుతున్నది. భారత హిందూ పవిత్ర వివాహబంధం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతూ, కుటుంబంలో నవ్వుల పువ్వులు పూయాలి. ప్రపంచదేశాలకు భారతీయ వివాహ వ్యవస్థ దీపస్తంభం కావాలి. ఆలుమగలు మానసికంగా ఏకం కావాలి. ప్రేమల పందిరిలో సుగంధ పరిమళాలు వెదజల్లాలి. దంపతులు దైవ స్వరూపులుగా పూజించబడాలి. విడాకులు లేని భారత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరు భాగస్వాములం అవుతామని ప్రతిన బూనాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం-సెస్ డైరెక్టర్ అల్లాడి

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 29 (నేటినిజం ప్రతినిధి): గ్రామీణ ప్రాంతంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చందుర్తి సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ అన్నారు, చందుర్తి మండలం కిష్టంపేట గ్రామము లో సెస్ వినియోగదారుల పేరు మార్పిడి, సెస్ ఓటు నమోదు కార్యక్రమం, సమస్యల పరిష్కార వేళా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు, ఈ సందర్భంగా అల్లాడి రమేష్ మాట్లాడుతూ చందుర్తి, రుద్రంగి మండలసెస్ వినియోగదారులకు విద్యుత్ సమస్యలు లేని మండలాలుగా తీర్చిదిద్దుతమన్నారు, అలాగేఎస్సీ,ఎస్టీ విద్యుత్ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాన్ని సెస్ కార్యాలయంలో సమర్పిస్తే 100 యూనిట్స్ వరకు విద్యుత్ మాఫీ ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు అంబిరి నరేష్, దేవరాజు, లక్ష్మీ రాజం, శ్రీనివాస్, సెస్ ఏ ఈ మధుకర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణలో కనిపించిన అరుదైన గంగానది చేప

హైదరాబాద్,డిసెంబర్29 (ఆర్ఎన్): హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ చాలా పెద్దది. అక్కడ చదువులే కాదు... పరిశోధనలూ చాలా లోతుగా జరుగుతాయి. వైవిధ్యభరితమైన చేపలపై తాజాగా పరిశోధనలు చేశారు. అప్పుడు కనిపించింది స్ప్రాట్ కొరికా సోబోర్నా చేప. ఇది మామూలు చేప కాదు. ఉత్తరాది రాష్ట్రాల్లో గంగానదిలో మాత్రమే ఇది కనిపిస్తుంది. అలాంటి చేప తొలిసారిగా దక్షిణాది రాష్ట్రాల జలాల్లో... అది కూడా తెలంగాణలో కనిపించింది. కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని తలాయ్ గ్రామంలోని ఓ కొండ నుంచి పారుతున్న నీటిలో ఈ చేప కనిపించింది. ఈ నీరు అలా పారుతూ... ప్రాణహిత నదిలో కలుస్తుంది. మరి ప్రాణహిత నది... గోదావరికి ఉపనది కాబట్టి... చివరకు ఆ నీరు గోదావరిలో కలుస్తుందని అనుకోవచ్చు. ఇప్పటివరకూ ఈ చేప... ఉత్తరప్రదేశ్‌లోని గంగానది, దాని ఉపనదుల్లో మాత్రమే కనిపించింది. అటు తూర్పు వైపున బంగ్లాదేశ్‌లో కనిపిస్తుంది. ఈ చేప జాతికి చెందిన చేపలు ఓసారి... కేరళలోని పొనానీ జలాల్లో కనిపించాయి. ఇండియాతోపాటూ... ఇండొనేసియా, మలేసియా, సింగపూర్‌లో ఈ చేపలు కనిపించాయి. ఈ చేపను ఉస్మానియా యూనివర్శిటీలోని... బయోడైవర్శిటీ అండ్ కన్సర్వేషన్ స్టడీస్ సెంటర్ లోని మహ్మద్ యూనస్, జువాలజీ విభాగంలోని కంటే కృష్ణ ప్రసాద్ సేకరించారు. ఇంటర్నేషనల్ రిసెర్చ్ జర్నల్లైన... ట్రెటెన్ట్ టాక్సాలో ఈ చేప విశేషాల్ని తెలిపారు. ఈ చేప ఆ కొండ జలాల్లోకి ఎలా వచ్చిందన్నది ఇప్పుడు మిస్టరీగా మారింది. ఎవరైనా పనిగట్టుకొని గంగానది నుంచి ఈ చేపను తెచ్చి... తెలంగాణలోని నీటిలో వేశారని అనుకోలేం. ఎందుకంటే... ఎవరూ అలాంటి పని చెయ్యడానికి ఆసక్తి చూపరు. పైగా ఇది అరుదైన చేప కాబట్టి... అంత రిస్క్ ఎవరు చేస్తారన్నది ప్రశ్న. ఇది జరగని పనిలా ఉంది కాబట్టి... ఆ కొండ జలాలకు గంగానది జలాలతో లింక్ ఉండి ఉంటుందనే కోణం కనిపిస్తోంది. ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో గంగానదికీ, తెలంగాణలో జలాలకూ లింక్ ఉండటం అనేది ఆశ్చర్యకరవిషయమే. అలా ఉంటేనే ఈ చేప ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది. ఏ లింకూ లేకుండా ఈ అరుదైన చేప రావడం సాధ్యం కాదంటున్నారు కొందరు. దీనిపై లోతైన సైంటిఫిక్ పరిశోధనలు జరపాల్సి ఉందని ఉస్మానియా యూనివర్శిటీ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కెల్లాల శ్రీనివాసులు తెలిపారు. ఈ చేపతో పాటూ... బకాలూ ఫిష్ రిటా బకాలు చేప కూడా పరిశోధకులకు లభించింది. దాంతోపాటూ... మరికొన్ని స్థానికంగా కనిపించే జీవ రాశుల్లు లభించాయి.

కాంగ్రెస్‌లో కాకరేపుతున్న పిసిసి చీఫ్ ఎంపిక

రేవంత్‌కు వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న నేతలు

కాంగ్రెస్ నేతల తీరును పట్టించుకోని అధిష్టానం

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): తెలంగాణ కాంగ్రెస్‌లో పిసిసి చీఫ్ ఎవరన్నది ఇంకా తెలియడం లేదు.

అయితే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రేవంత్ రెడ్డిల మధ్యనే ఫైట్ నడుస్తున్నట్లు సమాచారం. మెజార్టీ నేతలు రేవంత్ వైపు మొగ్గు చూపారని, పార్టీ అధిష్టానం కూడా ఇందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. అయితే దీనిని విహెచ్ లాంటి వృద్ధతరం నేతలు వ్యతిరేకిస్తున్నారు. తాము పార్టీని వీడుతామంటూ హెచ్చరికలు చేశారు. సీనియర్లు తాము పార్టీకి లాయల్‌గా ఉన్నామంటూనే.. వ్యతిరేక స్వరం వినిపిస్తున్నారు. అయితే విహెచ్ లాంటి వారిని పట్టించుకునే స్థితిలో ప్రస్తుత కాంగ్రెస్ అధిష్టానం లేదు. తెలంగాణ పీసీసీ చీఫ్ ఎంపిక పంచాయితీలో ఎవరి లెక్కలు వారికున్నాయి. గట్టి నేతను ఎంపికచేయాలన్న ఆలోచనలు ఉన్నారు. అందుకే ఇతర నాయకులు హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తమకొచ్చిన ఇబ్బందేం లేదంటున్నారు. ఆశావహుల్లో దూకుడుగా మాట్లాడే కాంగ్రెస్ సీనియర్ నేతలను పిసిసి పదవికి ఎంచుకుంటారని అంటున్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో కొందరు సీనియర్ నేతలు చేస్తున్న కామెంట్స్ పట్ల పార్టీ అధిష్టానం పెద్దగా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. పీసీసీ చీఫ్ కావాలన్నది ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బలమైన కోరిక. సీరియస్‌గానే ప్రయత్నం చేస్తున్నారు. తనను పీసీసీ అధ్యక్షుడిని చేయాలని ఓపెన్‌గానే కామెంట్స్ చేశారు. రేస్‌లో ఉన్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ మధుయాష్కీలు సైతం ఇంత వరకు తమ మనసులో మాటను బయటపెట్టలేదు. అలాగని తమ ప్రయత్నాల నుంచి వెనక్కి తగ్గలేదు. ఇదే సమయంలో ఎంపీ రేవంత్‌కు తప్ప ఎవరికి పదవి ఇచ్చినా ఇబ్బంది లేదని ఎమ్మెల్యే జగ్గారెడ్డి కామెంట్ చేయడం కలకలం రేపింది. ఈ అభిప్రాయం జగ్గారెడ్డిదేనా ఇంకెవరైనా వెనకుండి మాట్లాడించారా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రెండు మూడు రోజులుగా సీనియర్ నేత వి.హన్మంతరావు స్వరం పెంచారు. పీసీసీ చీఫ్ పదవి బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకు మధుయాష్కీ ఉన్నారుగా అని పేరు కూడా సూచిస్తున్నారాయన. ఒకవేళ రెడ్డియేతరులకు ఇవ్వాలని అనుకుంటే శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్క ఉండనే ఉన్నారు. ఇలాంటి ప్రకటనలు చూసిన కాంగ్రెస్ నేతలు ఇదంతా పార్టీలో మామూలే అని అనుకుంటున్నారు. మొత్తంగా పిసిసి పదవి కోసం పోటీ బాగానే ఉందని సమాచారం. కొత్త పీసీసీ చీఫ్ ఎంపికలో ఏం జరుగుతుందో అని అంతా సాక్షిగా చూస్తున్నారు.

పోడు భూముల సమస్యకు పులులతో చెక్?

ఇటీవలి ఘటనలపై గిరిజనుల ఆందోళన

సమస్యను పక్కదారి పట్టించేందుకే అంటున్న నేతలు

అధికారులే పులులను వదులుతున్నారన్న ఆందోళన

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): పోడు భూముల సమస్యపై ఇప్పుడు అధికార పార్టీలోనూ పెదవి విరుస్తున్నారు. ఈ సమస్యను సిఎం కెసిఆర్ పరిష్కరిస్తారన్న నమ్మకంలో పార్టీ నేతలు లేరు. అయితే అడపదడపా సిఎం కెసిఆర్ సమస్యను పరిష్కరిస్తారని చెబతూ కాలయాపన చేస్తున్నారు. మరోవైపు అధికార పార్టీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఇటీవల అటవీ అధికారులను గ్రామాల్లోకి రానివ్వవద్దని హుకూం జారీ చేశారు. అధికారుల సిఎం కెసిఆర్ నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని. పోడు భూముల పట్టాలను వారు వ్యతిరేకిస్తున్నారని మండిపడ్డారు. ఇదే క్రమంలో విపక్ష నేతలు కూడా మండిపడుతున్నారు. ఆరేళ్లయినా సమస్యను కొలిక్కి తీసుకుని రాలేదని ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఇతర ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతాగకుండా ఇటీవలి పులుల కలకలం వెనక అధికారుల హస్తం ఉందని ఆరోపిస్తున్నారు. కావాలనే పులలను వదిలి గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడుతున్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉండాల్సిన పులులు జనారణ్యంలోకి ఎలా వస్తున్నాయని మండిపడు తున్నారు. మనుషుల ప్రాణాలు తీస్తున్నాయంటే ఇది అధికారుల వైఫల్యం అన్నారు. అసలు ఈ పులులు అడవిలో ఆహారం దొరక్క జనావాసాలపై పడుతున్నాయన్న వాదనలో నిజం లేదని అంటున్నారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పెద్దపులి ఇద్దరి బలిగొంది. అలాగే గిరిజన ప్రాంతాల్లో సంచారం పెరిగింది. రెండు నెలలుగా పెద్ద పులుల సంచారం తెలంగాణ అటవీ ప్రాంతాలలో పెరిగింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు వాటి కదలికలు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో పులి పంజాకు ఇద్దరు బలయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొన్ని జంతువులు పెద్దపులి దాడిలో చనిపోయాయి. ఆ రెండు జిల్లాల్లో దాడి చేసిన పులి ఒక్కటి కాకపోయినా.. ఆదివాసీలు మాత్రం ఒకేరకమైన ఆరోపణలు చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో తాము పోడు వ్యవసాయం చేసుకోకుండా అధికారులే పులులను వదిలారని అంటున్నారు. ఇల్లెందు, పినపాక, కొత్తగూడెం నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచారం స్థానికులకు కంటిపై కనుకు లేకుండా చేస్తోంది. దానిని మగపులిగా గుర్తించినా.. బంధించలేదు. సారపాక దగ్గర ఏకంగా ప్రధాన రహదారి మీదకే టైగర్ వచ్చేసింది. ఇక్కడి అటవీ భూముల్లో గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తారు. ఈ పోడు వ్యవసాయాన్ని అడ్డుకుంటున్నారు అటవీ అధికారులు. శాంతి భద్రతల సమస్యగా మారిన సందర్భాలూ ఉన్నాయి. దీంతో ఆదివాసులను భయపెట్టడానికే అటవీ అధికారులు పెద్దపులులను తీసుకొచ్చి వదిలారని గిరిజన సంఘాలు అనుమానిస్తున్నాయి. ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రాంతానికి టైగర్లు ఎలా వచ్చాయి. పోడు వ్యవసాయంపై గొడవలు జరుగుతున్న ప్రాంతాలలోనే ఎందుకు తిరుగుతున్నాయి అని వారు ప్రశ్నిస్తున్నారు. 40 ఏళ్లుగా ఈ విధంగా పెద్దపులులు జనాలపై పడిన దాఖలాలు లేవని గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పులి భయంతో పంటలు కోయడానికి అడవులకు వెళ్లేందుకు జంకుతున్నారు గిరిజనులు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం అభయారణ్యాన్ని టైగర్ జోన్‌గా ప్రకటించేందుకు అటవీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో చత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి, మహారాష్ట్రలోని తాడోబా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని అభయారణ్యాన్ని కలుపుతూ టైగర్ జోన్‌గా ప్రకటించేందుకు అధికారులు దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. ఇక్కడి అటవీ ప్రాంతంలోకి దాదాపు 22 పెద్ద పులులు వచ్చాయని.. వాటిలో 20 టైగర్లకు అటవీ అధికారులు ట్యాగ్‌లు వేశారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ వాదనపై ఇప్పటి వరకు అటవీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.

ప్రత్యేక తెలంగాణలో టీచర్లకు బేడీలా

స్కూళ్లలో ఉండాల్సిన వారిని స్టేషన్‌లో నిర్బంధిస్తారా

టీచర్ల మహాధర్నాలో కోదండరామ్ ఘాటు విమర్శలు

టీచర్లకు మద్దతుగా నేతల ఆందోళన

హైదరాబాద్,డిసెంబర్29(ఆర్ఎన్ఎ): ప్రత్యేక తెలంగాణ సాధించుకుని ఆరేళ్లయినా టీచర్ల సమస్యలు పరిస్కారం కాకపోవడం దారుణమని పలువురు నేతలు మండిపడ్డారు. వీరి సమస్యలను పట్టించుకోకుండా వారిని నిర్లక్ష్యానికి గురి చేయడం దారుణమని అన్నారు. సమస్యలను పరిష్కరించాలని ఇందిరా పార్కు వద్ద టీచర్లు మంగళవారం ధర్నా తలపెట్టారు. ఈ ధర్నాకు వస్తున్న టీచర్లను పోలీసులు అరెస్టు చేశారు.

టీచర్ల డిమాండ్లన్నీ న్యాయమైనవని.. ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా టీజేఎన్ అధ్యక్షుడు కోదండరాం వ్యాఖ్యానించారు. టీచర్ల అరెస్ట్‌ను కోదండరాం ఖండించారు. క్లాస్ రూంలో ఉండాల్సిన టీచర్.. పోలీస్ స్టేషన్లో ఉండడమంటే ఈ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. అనధికారికంగా దాదాపుగా 25 వేల ఖాళీలు ఉన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. పదోన్నతులు వెంటనే కల్పించాలని చెప్పారు. పీఆర్సీను వెంటనే అమలు చేయాలని కోరారు. పీఆర్సీ విషయంలో 2018 నుంచి ఇవ్వాల్సిన బకాయిలను ఎగ్గొట్టే అవకాశం ఉందని ఆరోపించారు. సీపీఎస్ రద్దు చెయ్యాలి.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

కోవిడ్ రాని టీచర్లకు ఎనరు పెడుతున్నావ్ కేసీఆర్.. నీ కుర్చీకే ప్రమాదం ఉందని కోదండరాం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీచర్స్ మహాధర్నా అనేది ప్రభుత్వానికి ఓ హెచ్చరిక అని మాజీ రాజ్యసభ సభ్యులు, సీపీఐ నాయకులు అజీజ్ పాషా పేర్కొన్నారు. పీఆర్సీ.. బదిలీలు.. ఖాళీలపై ప్రభుత్వం చేసిన వాగ్దానాలను నెరవేర్చడం లేదన్నారు. ఎడ్యుకేషన్‌కు సౌత్ ఇండియాలోనే అతి తక్కువ బ్జడెట్ కేటాయిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. అక్షరాస్యతను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. సీపీఐ తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని అజీజ్ పాషా వెల్లడించారు.

తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పిన సీఎం కేసీఆర్ టీచర్లకు పిఆర్‌సి ఎందుకు ఇవ్వడం లేదని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా40 వేల టీచర్ల పోస్టులు ఖాళీ ఉన్నాయని.. వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్. విద్యావ్యవస్థను మరిచి పోయి బార్లు వైన్స్ పై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టాడన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం ఫెయిల్